A-00097

*Issued on 20-3-'62*

**Volume III**

**No. 1**

**13th March, 1961**
**(Monday)**

**22nd Phalguna 1882 S E.**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part I — Questions and Answers

---

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 1–47 |
| Business of the House | 47 |

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director Government Printing Press, Hyderabad-A P

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

Part I — Questions and Answers

OFFICIAL REPORT

---

*Twenty Eighth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEBLY

*Monday, the 13th March, 1961*

The House met at Half Past Eight of the Clock

(THE DEPUTY SPEAKER IN THE CHAIR)

## QUESTIONS AND ANSWERS

### *Elections to Parvathipuram Municipality*

*695—*

*883 (1226) Q — *Sri P Gunnayya* [*Put by Sri V Visweswara Rao*] (*Mylavaram*) Will hon the Chief Minister be pleased to state

(a) whether any arrangements have been made by the Government for conducting elections to Parvathipuram Muncipality,

(b) if so, when the elections will take place,

(c) the number of Wards into which the said Municipality is divided,

(d) whether there is any proposal to construct a building for the Muncipal office, and

(e) if so, when ?

*The Chief Minister (Sri D. Sanjivayya)*

(a), (b) and (c) The ward division of the Municipality has not been completed Necessary arrangements for conducting elections to the Municipialty will be made after the ward division is finalised.

(d) The answer is in the negative

(e) Does not arise

(ఎ) (బి) (సి) లకు Ward division ఆ పురపాలక సంఘానికి ఇంకా పూర్తి కాలేదు పురపాలక సంఘానికి ఎన్నికలు జరపడము ward division పూర్తి అయిన తరువాత ఏర్పాటు చేయబడును (డి) లేదు (ఇ) ఉత్పన్నము కాదు

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) ఈ పురపాలక సంఘానికి ward division ఎప్పటినుంచి ప్రారంభించారు? ఇంత కాలముగ ఎందుకు పూర్తి కాలేదు?

శ్రీ డి సంజీవయ్య ఎప్పటినుంచి ప్రారంభించారో తెలియదు బహుశ రెండు మూడు మాసములనుంచి జరుగుతూ ఉండవచ్చు అందులో కొన్ని ఇబ్బందులు రావడంవల్ల Inspector General of Local Administration గారు పరిశీలిస్తున్నారు

శ్రీ వి విశ్వేశ్వరరావు Ward Division చేయటానికి రెండు మాసములు పట్టుతుందా? అయితే ఇది కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీయా? అదివరకు ఉన్నదా?

శ్రీ డి సంజీవయ్య ఇదివరకు పంచాయతీ బోర్డుగా ఉన్నది కొత్తగా convert చేశాము Division నిర్ణయించడములో ప్రజలకు ఆక్షేపణలు ఉంటే అవి అన్నీ పరిశీలించి చేయవలసి ఉంటుంది అందువల్ల ఆలస్యము జరుగుతూ ఉండవచ్చు

శ్రీ షేక్ మౌలాసాహేబు (ఉదయగిరి) అధ్యక్షా! Wards divisionను నిర్ణయించ డములో Backward Classes, Scheduled Classes వారు అల్పసంఖ్యాకులు ఎక్కువ జనాభాగా ఉన్నప్పటికినీ, వారిని రానివ్వకుండా చేయడము జరుగుతున్నది అందులో మేజరు పంచాయితీ ఉన్నచోట రెండేసి బ్లాకులు కలిపి నిర్ణయించడము వల్ల వారు రాలేక పోతున్నారు ఆ విధముగ కాకుండా ఈ అధికార వికేంద్రీకరణ జరిగినప్పుడు ఎన్నికలలో అన్ని వర్గాల వారు రావటానికి వీలుగా ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందా?

శ్రీ డి సంజీవయ్య అలాంటి వ్యవహారము ఇంతవరకు నా దృష్టికి రాలేదు వస్తే, దానిని సవరించటానికి ఆలోచిస్తాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) పార్వతీపురం మేజరు పంచాయితీని మునిసిపాలిటీగా నోటిఫై చేసి ఎన్నాళ్లు అయినది?

శ్రీ డి సంజీవయ్య నాకు జ్ఞాపకము లేదు చాలా రోజులు అయినదనుకుంటాను

శ్రీ ఎ సత్యనారాయణమూర్తి (పాలకొల్లు-జనరల్) అధ్యక్షా! మునిసిపాలటీల term అయిదు సంవత్సరాలు చేయటానికి బిల్లు ప్యాసు అవుతుంద

న్నారు ఇప్పుడు రాబోయే బిల్లు అదివరకు ఉన్నవాటికికూడ వర్తిస్తుందా, కొత్త వాటికి మాత్రమేనా ?

శ్రీ డి సంజీవయ్య బిల్లు శాసన సభ ఎదుటకు వచ్చినప్పుడు గౌరవ సభ్యులు ఎట్లా నిర్ణయించి ఆమోదిస్తే అట్లా వర్తిస్తుంది

శ్రీ ఎన్ శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం - రిజర్వుడు) ప్రత్యేకంగా ఏదైనా విషయము ఉంటే, తమ దృష్టికి తెమ్మని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు ఒకటి అర ఉంటే అట్లాగే తేవచ్చు ఆ విధముగ ఎక్కడైనా జరిగేటట్లయితే, దీనిని ఒక enquiry పెట్టించి పరిష్కారము చేయమని General Instructions, అన్ని చోట్లకు వర్తించే టట్లుగా issue చేస్తారా ?

శ్రీ డి సంజీవయ్య గౌరవ సభ్యులు మేము అంటున్నారు ఇంకను ఎవరెవరు ఉన్నారో తెలియదు ఆ విధముగ ఎక్కడను జరిగి ఉండవని భావిస్తున్నాను జరిగి ఉంటే, నా దృష్టికి తెమ్మని కోరుతున్నాను

శ్రీ షేక్ మౌలా సాహేబు అధ్యక్షా, మా నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకాది మేజరు పంచాయతీ నేను ఉన్న పదియవ వార్డులో Minorities యొక్క జనాభా చాలా ఎక్కువగ ఉన్నది Divisions మార్పుకముందు Minorities కూడ వస్తూ వచ్చారు ఇప్పుడు ఈ విధముగ చేయడమువల్ల వాళ్ళు రాలేకపోతున్నారు పదియవ వార్డు తొమ్మిదవ వార్డులో కలిపి, అది అంతా ఒక బ్లాకు అని అన్నారు అదేవిధముగ ఒకటి, రెండు వార్డులు కలిపి, ఒక బ్లాకు అన్నారు ఈవిధముగ బ్లాకులుగ చేయడములో అధికారము ఒక మంత్రిగారి చేతిలో ఉంటే ఆయన file ఇంకొక మంత్రిగారు తెప్పించి నెలల పర్యంతము తనవద్ద పెట్టుకోవడము జరిగింది ఈ విధముగ చేయడమువల్ల ఎన్నికలలో చాలా అన్యాయములు జరిగినవి ఈ విషయము ఇప్పుడు మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను విచారిస్తారా ?

శ్రీ డి సంజీవయ్య మౌలా సాహేబుగారు ఒక పెద్ద ఉపన్యాసము చేశారు ఒక మంత్రిగారి file మరొక మంత్రిగారు తెప్పించుకునేపద్ధతిలో రూల్సు కూడ ఉన్నవి ఏదో ఎక్కడో పొరబాటు జరిగిఉంటే వాస్తవిక పరిస్థితి తెలుసుకోటానికో, లేకపోతే ఫలానావిధముగ అన్యాయము జరిగిందంటే, అది నిజమా కాదా అనేది తెలుసుకోటానికో file తెప్పించుకోవచ్చు అది అన్యాయము కాదు రెండవది మౌలా సాహేబుగారు నంబూరు శ్రీనివాసరావుగారు ఇద్దరు చేరి ఒకచోట కూర్చుని, ఒక unofficial Committee గా, అలాంటి అన్యాయములు జరిగి ఉంటే, విచారించి, ఎక్కడెక్కడ ఏమేమి జరిగాయో detailed గా ఒక రిపోర్టు ప్రభుత్వానికి పంపిస్తే వాటిని సవరించటానికి ప్రయత్నము చేస్తాము ఏదో ప్రశ్న రూపంలో

కాకుండా వాటిని సవరించటానికి ఒక నిర్మాణాత్మకమైన సూచనలతో కూడు కున్న ఒక పథకమును తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తే, దానిని గురించి instructions ఇవ్వటానికి ప్రయత్నము చేస్తాను

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షా, మేము ఇద్దరము గరీబులము Unofficial Committee గా కాకుండా Official Committee గానే వేసి, T A వగైరాలు ఇస్తే అట్లాగే ఎవరైనా పెద్దవారి సలహా పొంది రిపోర్టు పంపటానికి అభ్యంతరము లేదు

(No answer)

శ్రీ పి గున్నయ్య (పాతపట్నం - రిజర్వుడు) అధ్యక్షా, పార్వతీపురం మేజరు పంచాయితీని మునిసిపాలిటీగా చేశారు అది అయిన తరువాత ఎన్ని కలు జరపాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నదో చెబుతారా?

శ్రీ డి సంజీవయ్య మేజరు పంచాయతీని మునిసిపాలిటీగా మార్చిన తరువాత ఫలానా తేదీలోగా ఎన్నికలు జరపాలని ఏర్పాటు చేస్తారు మామూలుగా ఇన్ని మాసములు అని ఉంటుంది ఆ instructions యొక్క copy గౌరవసభ్యులకు కావాలంటే, అడగవచ్చు కాపీ ఇప్పించటానికి అభ్యంతరము లేదు

శ్రీ ఎమ్ నాగిరెడ్డి (మాచర్ల) అధ్యక్షా, Wards Division లో ఈ విధముగ బ్లాకులుగ ఏర్పాటు చేసేబదులు Number of Voters divided by Number of Seats అని పెట్టి ఒకటి అని, రెండు అని serial number లో divide చేస్తే, ఏలాంటి పేచీలు రావుగదా! అలాంటి విధానం ఏదైనా ఎందుకు ఆలోచించకూడదు ?

శ్రీ డి సంజీవయ్య ఒక Integrated Bill రాబోతుంది అది వచ్చినప్పుడు గౌరవసభ్యులు సూచిస్తే ఆలోచించవచ్చును

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఒక మంత్రిగారి file మరొక మంత్రిగారు తెప్పించుకుని చూడడములో తప్పేమీ లేదు అని అంటున్నారు కాని తెచ్చుకున్న file తిరిగి పంపివేయకుండా తనవద్దనే పెట్టుకోవడము లేదా దానికి వ్యతిరేకముగ వ్రాయడము, ఇవి అన్నీ చేయడము రూల్సులో ఒక భాగమేనా ?

శ్రీ డి సంజీవయ్య ఈ ప్రశ్నలో ఎన్నో presumptions, suppositions ఉన్నవి ఎక్కడో ఏమో వ్రాశారని, నెలల పర్యంతము పెట్టుకున్నారని అనడం భావ్యముకాదు ఎక్కడవ్రాశారో, ఎప్పుడో, ఏమిటో specific గా చెప్పాలి గాని, ఊరకనే generalise చేసి చెప్పడము భావ్యముకాదు

శ్రీ ఆర్ లక్ష్మీనరసింహందొర (టెక్కలి) Double Member Constituencies ఇంకా ఉంటాయా, తీసివేస్తారా ?

శ్రీ డి సంజీవయ్య ఈ ప్రశ్నను గురించి ఆలోచించలేదు Municipality చట్టములో ఇంతకుపూర్వము ఏ విధముగా ఉంటే, ఆ ప్రకారమే జరపాలని అనుకొంటున్నాము

## *Town Planning Scheme for Krishnalanka area in Vijayawada*

696—

*1113 Q —*Sri V Visweswara Rao* Will hon the Chief Minister be pleased to state

(a) whether the Municipal Council, Vijayawada formulated Town Planning Scheme for Krishnalanka area at present (portion of the 17th Ward, 29th and 30th Wards of the Municipality) and forwarded the same for approval and sanction of the Government, and

(b) if not, at what stage the matter stands ?

*Sri D Sanjivayya*

(a) The answer is in the negative

(b) Recently the Deputy Chief Town Planner, Guntur has inspected and suggested formulation of 12 new Schemes for the entire town including Krishnalanka area as Town Planning Scheme No 1 in one of the proposed Schemes These suggestions are being considered

శ్రీ వి విశ్వేశ్వరరావు అధ్యక్షా, ఇంకా ఎంతకాలములో finalise చేస్తారు ?

శ్రీ డి సంజీవయ్య ఎంతత్వరగా వీలు అయితే, అంతత్వరగా అని అంటున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు ఎంతత్వరగా వీలు అయితే అనేదికాదు ఇది వరలో కృష్ణానదికి వరదలు రావడం ఇళ్లు కొట్టుకొనిపోవడం, ప్రజలు ప్రాణాలు తప్పించుకుని బైటపడడము జరిగిందని ప్రభుత్వానికి తెలుసు దానికి సరయిన పథకాలు లేకపోవడంవల్ల ఇబ్బందిగా ఉన్నదనికూడ తెలుసు అందు వల్ల దానికి ఒక flood bank ఏర్పాటు చేయాలని ఒక స్కీము ఉన్నది అందు వల్ల ఎంతత్వరగా వీలు అయితే అనే మాదిరి కాకుండా, వర్షాకాలము, కృష్ణా నది వరదలు దృష్టిలో పెట్టుకుని త్వరగా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ డి సంజీవయ్య అక్కడ నివసించేవారికి వరదలవల్ల ప్రమాదమని ప్రభుత్వానికి తెలియకపోలేదు కాబట్టి త్వరలోనే ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము

### *Water Scheme in Guntakal Municipality*

697—

*1320 Q —*Sri S Narayanappa (Gooty - General)* Will hon the Chief Minister be pleased to state

(a) whether any proposal has been received by the Government from the Guntakal Municipality regarding expansion of the present water scheme in this year,

(b) if so, the action taken in this regard,

(c) the estimated cost of the expansion scheme, and

(d) whether estimates have been prepared ?

*Sri D Sanjivayya*

(a) The answer is in the negative

(b), (c) and (d) Do not arise

శ్రీ ఎస్ నారాయణప్ప అధ్యక్షా ! గుంతకల్ మునిసిపాలిటీకి water supply scheme ను అమలు జరిపి దాదాపు మూడు సంవత్సరములు అయినది అక్కడ ఒకటి, రెండు వార్డులలో Tax Pay చేసే జనాభా ఎక్కువగ ఉన్నది ఈ స్కీమును గురించి Estimates తయారు చేసి ప్రభుత్వానికి పంపనట్లుగా తెలిసింది కాబట్టి, అవి త్వరలో ప్రభుత్వానికి పంపేటట్లుగా instructions పంపిస్తారా ?

శ్రీ డి సంజీవయ్య పంపరు ఎందుకంటె తృతీయ పంచవర్ష ప్రణాళిక తయారు అయినది ఆ ప్రణాళికా కార్యక్రమములలో ఇది చేర్చబడ లేదు తయారు చేసి పంపమని వ్రాశాము కాని వారు తయారు చేసి చేర్చలేదు అందులో చేర్చకపోతే అమలు జరుపలేము అందులో చేర్చకుండా ఉన్నప్పుడు దానిని అమలు జరిపితే, అది అంతా వృథా ప్రయాస అని చెప్పదగును

### *Representation of the Scheduled Caste employees in the Collectors' offices*

698—

*763 Q.—*Sri N Srinivasa Rao* Will the hon. Deputy Chief Minister be pleased to state

Whether there is any proposal to have sufficient representation of the Scheduled Caste employees in the Lower Division Clerks, Upper Division Clerks, Huzur Head Clerks, working in the Collectors' Offices of various Districts ?

*[ The Minister for Home deputised Deputy Chief Minister and answerd the question] The Minister for Home (Sri M Narasinga Rao)* The answer is in the negative

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షా, "negative' అని సమాధానము ఇస్తున్నారు ' Negative" అనటానికి కారణమేమి ?

శ్రీ ఎమ్ నరసింగరావు నావద్ద దానికి information లేదు కారణము తెలియదు

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షా మద్రాసు ప్రభుత్వములో ఉండగా 8 మంది హరిజనులను మాత్రమే recruit చేశారు Deputy Collectors గాను చేశారు తరువాత మన ప్రభుత్వము ఏర్పడిన మరల recruitment జరగలేదు ఇక పోతే, L D Cs గా గాని, U D Cs గా గాని జిల్లాలలో Scheduled classes వారికి నిర్ణయించబడిన quota of posts వారికి లభించడములేదు దానికి కారణము అడిగితే candidates లేరు అని జవాబు ఇచ్చారు Concerned మంత్రిగారిని అడిగితే తెలుస్తుందేమో, వారు వచ్చేవరకు దయచేసి దీనిని Postpone చేస్తారా ?

*Deputy Speaker* No question of postponement of anwers

శ్రీ ఎన్ శ్రీనివాసరావు నా ప్రశ్నకు జవాబు రాలేదండి ఎట్లా ?

శ్రీ డి సంజీవయ్య ప్రతి Category లో కూడ నూటికి 17 వంతులు Scheduled Castes and Scheduled Tribes కు అని, 38 వంతులు Backward classes కు అని ఏర్పాటు చేశాము ఆ percentage fill up చేయటానికి candidates లేరు పోను పోను fill-up చేయటానికి ప్రయత్నిస్తాము

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షా, Candidates లేకపోతే, ఉన్న వారికి నాలుగుమాసములు time ఇచ్చి, test pass చేయమనిగాని, ఇంకా వీలుగాఉంటే age exemption కూడ ఇచ్చిఅయినా ఆ percentage meet చేయటానికి ప్రభుత్వము ప్రయత్నించమని కోరుతున్నాను అవిధముగ చేస్తే వారికి సహాయము చేసినట్లు అవుతుంది ఆ విధముగ చేస్తారా ?

శ్రీ డి సంజీవయ్య Scheduled Castes and Scheduled Tribes కు 25 సంవత్సరాలు అని, మిగతావారికి 30 సంవత్సరాలు అని exemption ఇచ్చాము ఇప్పుడు ఈ 30 సంవత్సరాలు అనేదికూడ తీసివేసి, వారు జీవితములో ఎప్పుడైనా పబ్లికు సర్వీసుకమిషనువారి ఎదుటకు పరీక్షకు కూర్చోటానికివీలుగా పెట్టాము వీలుగాఉంటే నంబూరు శ్రీనివాసరావుగారుకూడ Public Service Commission పరీక్షకు కూర్చోవచ్చు

ఒక గౌ సభ్యుడు అధ్యక్షా, జిల్లాలలో ఉన్న Collector Office లో పనిచేసే వారికి కూడ ఇది అన్వయిస్తుందా ?

శ్రీ డి సంజీవయ్య అన్ని గవర్నమెంటు ఆఫీసులవారికి అన్వయిస్తుంది అంతేకాకుండా మునిసిపల్ ఆఫీసు, పంచాయతీసమితి, జిల్లాపరిషత్తు ఆఫీసుల లోని వారికికూడ అన్వయింపజేయాలని ఆలోచిస్తున్నాము

శ్రీ ఎస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం - రిజర్వుడు) అన్ని Categories లోను ఈ representation లేదని చెబుతున్నారు అయితే ఏ ఏ categories లో లేదో, దానికి fresh గా recruit చేసేలోగా అంతవరకు recruit చేయకుండా ఆపుతారా ?

శ్రీ డి సంజీవయ్య ఏ category అనేది ఏమీలేదు అయితే అందాకా recruit చేయవద్దంటే, మిగతావారిని ఎవ్వరినీ తీసుకోకుండా అందరినీ వీరినే తీసుకోవాలనిఅంటే అది కష్టమవుతుంది

శ్రీ ఎస్ వేమయ్య అధ్యక్షా, ఈ percentage of representation పూర్తి అయ్యేటంతవరకు ఎవ్వరినీకూడ తీసుకోవద్దని అనడములేదు Representation పూర్తి అయ్యేటంతవరకైనా ఆ విధముగ చేస్తారా ?

శ్రీ డి సంజీవయ్య ఇప్పుడు ఉదాహరణకు Deputy Collectors విషయము తీసుకోండి దాదాపు నూరుమందో ఎంతమందో కావలసివస్తే, అయిదారుమందికంటే ఎక్కువమంది లేరు ఆ quota of representation పూర్తిఅయ్యేదాకా ఇతరులను recruit చేయకూడదు అని అంటే, మిగతా జాతులవారికి recruitment లేదని అర్థము అదిమాత్రము న్యాయముకాదు ఆ విధముగ చేయడము కష్టము

## Pattas to Service Inam Lands

699—

*1366 Q —Sri G Nageswara Rao [Put by Sri A. Venkatarama Raju] (Razole - General) Will the hon. Deputy Chief Minister be pleased to state

(a) whether the Government propose to give pattas to those who have purchased the service inam lands instead of taking over by the Government, and

(b) whether the Government also propose to give pattas to the poor people who are living since a long time on the service inam lands which were purchased by others or gifted in favour of any institution or temple?

*Sri M Narasinga Rao*

(a) and (b) No such proposals are under the consideration of the Government

శ్రీ ఎ వెంకటరామరాజు అధ్యక్షా, ఈ ఇనాము భూములకు సంబంధించి నంత వరకు ఆర్డర్లు ఇవ్వడములో ఒక సంవత్సరములోనే రెండు రకాలుగా పంపిచారు ఇప్పుడు చేస్తున్న వాటిని తీసుకుని sales ఎంత వరకు జరిగినవో వాటికి పట్టాలు ఇవ్వటానికి అవకాశములు ఏమిటో తెలుసుకోమని ఒక డిపార్టు మెంటును వేశారు మరల వెంటనే మూడు మాసముల తరువాత వారిని తొలగించటానికి అభ్యంతరములు ఏమిటి అని నోటీసులు ఇచ్చారు రెండవ ఆర్డరు పంపటానికి కారణము ఏమి? ఈ విధముగ రెండు రకాల ఆర్డర్లు ఎందు వల్ల పంపించారు?

శ్రీ ఎమ్ నరసింగరావు ఆ విధముగ ఆర్డర్లు ఎందు వల్ల ఇచ్చారో తెలియదు ఇక్కడ ఆ సమాచారము లేదు ఇనాం భూములకు వారికి పట్టాలు ఇవ్వటానికి proposals ఉన్నవా అని అడిగారు దానికి లేదు అని చెప్పాను ఆర్డర్లు ఎందువల్ల ఇచ్చారో తెలియదు డిప్యూటీ ముఖ్యమంత్రి గారిని అడిగితే తెలుస్తుంది

శ్రీ ఎమ్ నాగిరెడ్డి Service Inam landsకు పట్టాలు ఇస్తున్నారు అమ్ముకునే హక్కుతో ఇచ్చారా? అది వరకు అలాంటిది ఏమీ లేదు D C Grants ఇస్తున్నట్లే ఇస్తున్నారా?

శ్రీ ఎమ్ నరసింగరావు తెలియదు Information లేదు

*Sluice at Iddivanipalem in Itchapuram Taluk*

700—

*381 (1290) Q —*Sri P Gunnayya* Will the hon Minister for Public Works be pleased to state

(a) whether there is any proposal to construct a sluice at Iddivanipalem to Gona Marigedda in Vuddanam area, Itchapuram Taluk, Srikakulam District, which

would bring an additional extent of 2,000 acres of dry banjar land under wet cultivation, and

(b) if so, when it will be implemented?

*The Minister for Public Works (Sri A Satyanarayana Raju)*

(a) Yes, Sir

(b) Soon after the estimate, which is under preparation, is sanctioned

(ఎ) అవును (బి) అంచనాలు తయారు అవుతున్నవి అవి మంజూరు కాగానే పనులు ప్రారంభించబడును

శ్రీ పి గున్నయ్య అధ్యక్షా, ఈ గడ్డపని చాల రోజులుగా ఆలస్యంతో జరుగుతున్నది ఆ ప్రాంతపు ప్రజలు ఆందోళన చేస్తున్నారు కాబట్టి త్వరలో పూర్తి చేయటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు అవునండి కొంత ఆలస్యమే జరిగింది ఇదివరకు వేసిన అంచనాలప్రకారం చూస్తే అందులో తప్పులు ఉన్నవని తెలిసింది అందువల్ల మరల పరిశీలించమని Superintending Engineer కు పంపించాము వారు పరిశీలిస్తున్నారు కొద్ది ఆలస్యము జరిగినా త్వరలో take-up చేయడానికి ప్రయత్నము చేస్తాము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ ప్రశ్నలో 1960-61 విషయము అడిగారు- ఇంకా estimates తయారు అవుతున్నాయని మంత్రిగారు చెప్పారు అయితే 1960-61 లో ఏమీ ఖర్చుచేయనట్లేనా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు అంచనాలు తయారు అవుతున్నవే కాని శాంక్షను కాలేదు పరిశీలన, శాంక్షను జరిగిన తరువాత execution జరుగుతుంది Superintending Engineer గారు మరల తప్పులు సవరించటానికి పరిశీలన చేస్తున్నారు

### *Accident to a Helper in Nellimerla H S S*

701—

*554 (1525) Q—*Sri S V. K Prasad (Channur)* Will the hon Minister for Public Works be pleased to state,

(a) whether it is a fact that a helper in the Electricity Dept named A. Chinna Pyadiapalli working at Nellimerla H S S met with an accident on 10th April 1960 while on duty and died,

(b) if so, whether any compensation was due to be paid to his widow,

(c) if so, how much,

(d) whether any petition was receive from the wife of the deceased and whether any amount by way of compensation was paid to her, and

(e) whether there are any arrears of salary or increments due to the deceased, and if so, whether the said amount was paid to his wife?

*Sri A Satyanarayana Raju*

(a) Yes Sir This happened during normal discharge of his duties

(b) Yes Sir, to the legal dependents of the deceased.

(c) Proposals recommending payment of Rs 1800/- towards compensation to the legal dependents of the deceased are being sent by the Chief Engineer to Commissioner, Workmen's compensation, Govt of Andhra Pradesh for his concurrence

(d) Yes, Sir, Petition was received by the Chief Engineer (Electricity Board) Regarding the payment of compensation to her, this does not arise in view of my answers to clauses (b) and (c) above

(e) Yes, Sir The difference of pay and arrears of duty period pay have been paid to the legal heir

(ఎ) అవును మామూలుగా చేస్తున్నప్పుడు ఇది సంభవించింది (బి) అవును చనిపోయిన వ్యక్తి యొక్క legal representatives కు ఇవ్వవలసి యున్నది (సి) 1800 రూపాయలు చనిపోయిన వారి legal representatives కు నష్టపరిహారము క్రింద ఇవ్వవలసిందిగా సిఫార్సు చేశారు అది కార్మిక నష్టపరిహారము ల కమిషనరుగారి ఆమోదమునకు చీఫ్ ఇంజనీరుగారు పంపిస్తున్నారు (డి) అవును నష్టపరిహారముకోసము పెట్టిన అర్జీ అందినది పై సమాధానాల దృష్ట్యా డబ్బు ఇవ్వబడును (ఇ) జీతమునకు సంబంధించిన arrears డ్యూటీ కాలపు బకాయజీతమ్ము, legal heir కు చెల్లించబడినది

శ్రీ ఎస్. వి కె ప్రసాద్ అధ్యక్షా నిర్ణయించబడిన 1800 రూపాయలు చెల్లించారా లేదా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు : ఇంకా లేదు ఇకమీదట చెల్లిస్తారు

శ్రీ ఎస్ వి కె ప్రసాద్ Salary arrears, Compensation leave salary arrears - increment వగైరాలతోసహా త్వరలో చెల్లించటానికి చూస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు తప్పకుండా

శ్రీ ఎమ్ నాగిరెడ్డి ఇది 10 వ ఎప్రియల్ లో జరిగింది ఇప్పటికి దాదాపు ఒక సంవత్సరము గడిచిపోయింది Compensation డబ్బు ఇచ్చేదానిని గురించి ఉన్న proceedure లో ఏదైనా difficulties ఉంటే, దానిని సవరించి, ఆ డబ్బును త్వరలో ఇచ్చేటట్లు చూస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు అవును ఆలస్యము కాకూడదు నిజమే ఎందువల్ల ఆలస్యమైనదో కనుక్కుందామని నేనుకూడ అనుకున్నాను త్వరలో ఇప్పించేటట్లు చూస్తాను

శ్రీ ఎస్ వేమయ్య మనిషి చనిపోవడమే తీరని నష్టం ఈ 1800 ఏ basis మీద fix చేశారు ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు Compensation fix చేయడము చట్ట సమ్మతముగానే ఉంటుంది ఆ సూత్రాలన్నీ చెప్పాలంటే, సమయం లేదు అది చాలా దీర్ఘమైన విషయం

*Electricity to the Villages in Polavaram taluk*

702-

*947 Q —*Sri P. Kodanda Ramaiah* (*Polavaram*) Will the hon. Minister for Public Works be pleased to state.

the number and names of the villages in Polavaram taluk, West Godavari District, which were supplied with electricity during 1959-60

*Sri A Satyanarayana Raju* The matter relates to the State Electricity Board It has been ascertained from the Board that no villages were electrified in this taluk during 1959-60

ఈ విషయం రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డువారికి సంబంధించినది 1959-60 లో యీ తాలూకాలో ఏ గ్రామానికి కూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడ లేదని బోర్డువారు తెలిపారు దీనికి నా విచారాన్ని తెలియచేస్తున్నాను

శ్రీ పి కోదండరామయ్య ఇప్పటికి యీ ఆరు సంవత్సరాలలోనూ ఆ తాలూకాలో ఒక గ్రామానికికూడా విద్యుచ్ఛక్తి సరఫరాకాలేదు ప్రక్క-

నున్న కొవ్వూరు, చింతలపూడి తాలూకాలకు జరిగినంతైనా ఈ ప్రాంతాలకు జరిగేట్లు ఆ బోర్డువారికి యీ ప్రభుత్వం వారు సలహా ఇస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు తప్పకుండా పోలవరం తాలూకాలో పట్టిశీమ, గూటాల, తాడిపూడి గ్రామాలకు మాత్రం ఎలక్ట్రిసిటీ ఉన్నది తరువాత జంగారెడ్డి గూడెం దాని చుట్టుపట్ల ఉన్న తొమ్మిది గ్రామాలకు వ్యాపార దృష్ట్యా కూడా పరిశీలించడానికిగాను వాటిని ఏ విధంగానైనా చేర్చవలెననే కార్యక్రమం సాగుతోంది

శ్రీ పి కోదండ రామయ్య గూటాల, పట్టిశీమ వగైరాలకి లేదండి ఒక హుకుంపేట తప్ప ఏ గ్రామానికీ లేదు అవి వేయాలనే సంకల్పం ఆరు సంవత్సరాలనుంచీ ఉన్నది అవి యీ ఆరు సంవత్సరాలనుంచీ జరగలేదు ఇప్పుడయినా యీ సంవత్సరంలోనైనా అది పూర్తి అవడానికి ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు పోలవరం తాలూకా గూటాల తాడిపూడి గ్రామాలకు ఎలక్ట్రిసిటీ బోర్డువారు మంజూరు చేశారు అనే నా ఉద్దేశం త్వరలోనే అది అమలు జరిపేట్లు చూస్తాను

### *Minor Irrigation Works in Bobbili taluk*

703—

*302 (1194) Q —*Sri P Gunnayya* Will the hon. Minister for Public Works be pleased to state

(a) the amount so far spent by the Government for Minor Irrigation Works in Bobbili Taluk, Srikakulam District, during the year 1960 61 ?

(b) whether any schemes had been prepared to spend the remaining amount, and

(c) the amount to be spent under the Major Irrigation works under the Public Works Department ?

*Sri A Satyanaryana Raju*

(a) An amount of Rs. 13,824 has already been spent on Minor Irrigation works completed and a further amount of Rs 6,176 is proposed to be paid for works in progress during 1960-61.

(b) Yes, Sir

(c) There are no Major Irrigation works in Bobbili Taluk.

ఎ ఇదివరకే పూర్తయిన చిన్న తరహా నీటిపారుదల పథకాల మీద రూ 13,824 లు ఖర్చుచేశారు 60—61 లో ఇంకా సాగుతున్న పనులమీద రూ 6,176 లు ఖర్చు చేయాలను కున్నారు

బి ఔనండి

సి బొబ్బిలితాలూకాలో పెద్ద తరహా నీటిపారుదల ప్రాజక్టులు ఏమీ లేవండి

**శ్రీ పి గున్నయ్య** అధ్యక్షా, ఈ చెరువుల మరమ్మత్తులను 61 వ సంవత్సరంలో పరిషత్తులకు అప్పచెపుతా మన్నారు కాని పరిషత్తులు చేయలేదు తరువాత ఇప్పుడు రెవిన్యూ వారు కూడా చేయడంలేదు ఈ మిగిలిన డబ్బు చెరువుల మరమ్మత్తుకు రెవిన్యూ క్రింద ఖర్చు చేయడానికి ప్రభుత్వమువారు ఆలోచనలో ఉన్నారా ?

**శ్రీ ఎ సత్యనారాయణరాజు** వాటిని జిల్లాపరిషత్తులకు కాదండి పంచాయితీ సమితులకు అప్పచెప్పాలి అని నిర్ణయించారు ఇంకా అప్పచెప్పడంకూడ పూర్తికాలేదు

**శ్రీ యల్ లక్ష్మణదాస్ (పాతపట్నం-జనరల్)** అధ్యక్షా, ఈ చిన్న నీటివనరులు చెరువుల మరమ్మత్తు విషయంలో అక్కడ ఉన్న సప్లయి ఛానల్ గాని, లేకపోతే సప్లయివెయిర్సు గాని ఏమాత్రం బాగుచేయకుండా ఏదో చెరువుకు మరమ్మత్తు వచ్చిందంటే ఇంత మన్నుతీసి పోస్తున్నారు దానివల సక్రమమయిన మరమ్మత్తులు జరుగలేదు ఈ మైనరు ఇర్రిగేషనుకూడా మేజరు ఇరిగేషన్క్రింద కలిపి ముఖ్యంగా యీ జమీందారీ ఏరియాస్‌లో ఉన్న చెరువులు బాగా మరమ్మత్తులు జరిగి కండిషనులోకి వచ్చేవరకు మేజరు ఇరిగేషనుగా పి డబ్ల్యు డి క్రింద పెట్టి బాగుచేయడానికి యోచిస్తారా ?

**శ్రీ ఎ సత్యనారాయణరాజు** గౌరవసభ్యులు లక్ష్మణదాసుగారు ఇచ్చిన సలహా ఆలోచించతగినదిగానే నాకు కనిపిస్తోంది అటువంటి రిప్రజెంటేషన్సు కూడా ప్రభుత్వానికి వచ్చాయి అయితే సప్లయిఛానల్స్ మరమ్మత్తులుకూడా మెయిన్ చెరువుల మరమ్మత్తులలోనే ఇమిడి ఉన్నదనే విషయం తిరిగి మనవి చేస్తున్నాను

**శ్రీ షేక్ మౌలా సాహెబ్** అధ్యక్షా ఈ మైనర్ ఇరిగేషను చెరువుల విషయంలో కలెక్టరులకు రూ 7,500 లకు మించి ఖర్చుచేసే అధికారం లేదు పి బ్ల్యు డి వారి సూపర్‌విజను క్రింద జరుగవలసిన చెరువులు ఎన్నో ఉన్నాయి ఇటువంటి పరిస్థితులలో బ్లాకుసమితులకు ఇస్తే కలెక్టరులకు చేయడానికి లేకుండా పి బ్ల్యు డి సూపర్‌విజను క్రింద చేయించి అప్పచెప్పమంటున్నారు మరి

యీ బ్లాకుసమితులకు అ ప్పగించిన తరువాత వారెవరిదగ్గర చేయించి యీ చెరువులు బాగుచేయిస్తారు ? దానిని గురించి ప్రభుత్వం వారు ఆలోచిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు ఇప్పుడు లక్ష్మణదాసుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ చెప్పాను ఆ ఇబ్బందులున్నమాట వాస్తవం వాటిని గూర్చి ఆలోచించవలసి ఉన్నదని మనవిచేసినాను

شری مادھو راو ( حوکل ) — محترمہ صدر صاحبہ — یہ اچھا ہے مسائل اچھی طرح سے ایسے فرائض انجام دیئے سکتی ہیں لیکن انکے بجٹ میں عملہ نہ ہونے سے کام برابر نہیں ہو رہا ہے اسلئے میں عملہ کا معقول انتظام فرمائیں تو مناسب ہوگا ۔

శ్రీ ఎ సత్యనారాయణరాజు దానికి సంబంధించిన వ్యవహారాలు ఆలోచన ఇంకా చేయాలి అందులో టెక్నికల్‌గా పంచాయితీ సమితులకు గాని, ఇంకొక సంస్థకు గాని ఏమయినా చేసేట్లయితే అప్పుడు వీరి సహాయం లేకుండా పోతుందనే విషయం దానిలో ఏమాత్రంకూడా లేదు

శ్రీ ఎరుకు నాయుడు (సాలూరు-జనరల్) అధ్యక్షా, 60-61 సంవత్సరములో బొబ్బిలి తాలూకాలో ఖర్చు చేయవలసిన మొత్తం అలాట్‌మెంటు ఇంకా వారికి చేరలేదంటున్నారు అది తొందరగా వెళ్ళేట్లు ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ ఎ సత్యనారాయణరాజు తప్పకుండా చేస్తాం

*Translation of the important works of Tagore into Telugu*

704—

*582 (1567) Q —*Sri S Kasi Reddy* [*Put by Sri S. Vemayya*] Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether any proposal is under consideration of the Government to get important works of Tagore translated into Telugu , and

(b) if so, the names of the said works ?

*The Minister for Education and Transport* (*Sri S. B P Pattabhi Rama Rao*)

(a) Yes, Sir The proposal has since been dropped as the Central Sahitya Akademi have undertaken to translate and publish the works of Tagore

(b) Doest not arise

శ్రీ యస్ వేమయ్య అధ్యక్షా, ట్రాన్స్‌లేట్ అయిన పుస్తకాలు ఏమయినా ఉన్నాయండి ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు కేంద్రసాహిత్య అకాడమీవారు ట్రాన్స్‌లేటు చేయిస్తున్నారు వాటిలో ఒక వెయ్యి సెట్స్ కొనడానికి మూడవ ప్లానులో ఏర్పాటు చేశాము

శ్రీ యం నాగిరెడ్డి సెంట్రల్ అకాడమీవారు కొన్ని చేయవచ్చు మిగతావి వారేమి చేస్తున్నారో చూచి ముఖ్యమయినవి మన ప్రభుత్వం తరపున చేయడానికి అవకాశ మున్నదా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు వచ్చిన తరువాత చూద్దామండి చాలావరకు వారు చేస్తున్నారు

### *Review of t. standards of English in the Osmania University*

705—

*1127 Q.—*Sri S Kasi Reddy [Put by Sri S Vemayya]* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether the Osmania University appointed an Extension Service Department Committee to review the standards of English

(b) whether the said committee has prepared the English syllabus, and

(c) whether the Government propose to introduce it anywhere on an experimental basis ?

*Sri S B P Pattabhirama Rao*

(a) the answer is in the negative

(b) and (c) do not arise

శ్రీ యస్ కృష్ణావతారం (తాడేపల్లిగూడెం-జనరల్) ఏమీ ఎపాయింటు చేయలేదని చెబుతున్నారు ఇపుడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు స్టాండర్డు చాలా తక్కువగా ఉన్నది అనే విషయం మంత్రిగారికి తెలుసా ? ప్రక్కనఉండే యూనివర్శిటీస్‌లో ఇంగ్లీషులో డ్రామా, మోడరన్ పొయిట్రీ మొదలయినవి ఉంటే ఇక్కడ ఉస్మానియా యూనివర్శిటీలో బి ఎ కి కూడా నాన్‌డిటెయిల్స్ తప్ప వేరే ఏమీ సిలబస్ లేదు కాబట్టి ఇంగ్లీషు స్టాండర్డు ఇంప్రూవ్ చేయవలసిన అగత్యం ఉన్నది ప్రక్కనఉండే యూనివర్శి

టీస్‌తో బాటు ఒక లెవెలుకు తీసుకురావాలంటే తప్పకుండా సిలబస్‌ను రివైజు చేయవలసిన పరిస్థితి ఉన్నది కాబట్టి యీ విషయంపై ప్రభుత్వం ఏమయినా సిఫార్సు చేస్తున్నదా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు యూనివర్సిటి ఎపాయింట్ చేయలేదండి అక్కడ యూనివర్సిటీకి ఎటాచ్ చేసిన కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారికి ఎక్స్‌టెన్షన్ సర్వీస్ డిపార్టుమెంటు ఉన్నది వారు చూసుకుంటున్నారు ఈ మేటర్స్‌లో సాధారణంగా యూనివర్సిటీ బోర్డు ఆఫ్ స్టడీస్ ఉన్నది ఎకాడమిక్ కౌన్సిల్స్ ఉన్నాయి వారు చూసుకోవలసి ఉన్నది మనం దానిని గురించి జోక్యం కలిగించుకోవలసిన అవసరం లేదు

శ్రీ యం నాగిరెడ్డి అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్‌లో మూడు యూనివర్సిటీలు ఉన్నాయి ఈ మూడింటిని కూడా ఒకరకంగా తీసుకొచ్చి స్టాండర్డ్సు, బుక్స్ ఒకటే చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు పత్రికలలో వచ్చినది ఆ రకంగా ఈక్వల్‌గా చేయడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు గౌరవసభ్యులు చెప్పినదానికి సరిగా వ్యతిరేకంగా జవాబుచెప్పాను అదెలా పత్రికలో వచ్చినదో అర్థం కావడంలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆటానమస్ బాడీస్ అన్నారు ఆ సిలబస్‌లో ఏమయినా మార్పుచేశారా ? అంతవరకయినా ఇన్‌ఫర్మేషను ఉంటే ఇస్తారా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు ప్రశ్న ప్రత్యేకంగావేస్తే యూనివర్సిటీకి వ్రాసి తెప్పించి తమ ఎదుట పెడతాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నలో ఉన్నది Whether the Osmania University appointed an Extension Service Department Committee to review the standards of English, whether the said Committee have prepared the English syllabus and whether it is proposed to introduce it అందువలన అది వచ్చినదో లేదో కనుక్కోవలసిన అవసరం ఉన్నది

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు ప్రశ్న సరిగా చదివితే అర్థం అవుతుంది నేను సరిగా చదివి వినిపిస్తాను తమరు సరిగా ఫాలో అవమని ప్రార్థన whether the Osmania University appointed an Extension service Department Committee to review the standards of English, లేదని చెప్పాను కాని మళ్ళీ అడిగిన సప్లిమెంటరీ క్వశ్చన్‌లో

చెప్పాను వారు వేయులేదు కాని దానికి అలాట్ చేసిన ట్రయినింగు కాలేజీకి ఒక ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ఉన్నది వారు చూస్తున్నారని చెప్పాను తరువాత whether the said Committee has prepared the English syllabus అసలు కమిటీయే లేకపోతే సిలబస్ క్వశ్చన్ ఏమిటి? తరువాత సి కి whether the Government propose to introduce it anywhere అసలే లేకపోతే ఏదో చెబుతారే

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అదేదో నేను చెబుతానులెండి అధ్యక్షా వారు ఒక మాట చెప్పారు ఆ ఎసెస్‌మెంటు కమిటీ వేయలేదు కాని ఇంకొక కమిటీ వేశారని వారికి ఇన్‌ఫర్మేషను ఉందన్నారు ఆ సిలబస్ అయినా ఇవ్వ వచ్చు అందువలన వారికి వచ్చిన ఇన్‌ఫర్మేషను మాకుకూడ అందించమని కోరు తున్నాను అది అమలు జరగలేదంటే ఒప్పుకుంటాను ఎందుకంటే ఎసెస్‌మెంటు కమిటీని అమలు జరిపారా అంటే లేదన్నారు, బాగానే ఉంది కాని ఇంకొక కమిటీ వేశారని ఆలోచించిందని అన్నారు ఆ కమిటీ ఏమి ఆలోచించింది మీకేమి ఇన్‌ఫర్మేషను వచ్చింది ? అదేమయినా ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు అలా అడగండి బాగుంది యక్షప్రశ్నలు వేస్తే సమాధానం ఎట్లా చెప్పగలను

Osmania University has not appointed the Extension Service Department Committee to review the standards of English However there is an Extension Service Department attached to the College of Education, Osmania University There are similar Extension Service Departments attached to Government Training Colleges, Warangal, Kurnool and Rajahmundry These Departments conduct seminars in several schools for teachers of secondary schools in their jurisdiction in addition to research in teaching methods etc అదీ ఉన్న భోగట్టా ఎడిషనల్‌గా ఏమయినా కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయండి తమ ముందు పెడతాను

### *Blocks in Srikakulam District*

706—

*957 Q —*Sri A. Yerukunaidu* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) whether the Government propose to increase the number of blocks in Srikakulam district , and

(b) if so, whether the Zilla Parishad, Srikakulam or its Standing Committee recommended regarding the redelimitation of blocks?

*The Minister for Planning and Information (Sri P Ranga Reddy)*

(a) No, Sir
(b) Does not arise

శ్రీ ఎ ఎరుకునాయుడు అధ్యక్షా, లేదంటున్నారు శ్రీకాకుళంజిల్లా సాలూరులో additional block agency కి జిల్లాపరిషత్తువారు recommend చేశారు ఆ సమాచారం ఇక్కడ లేదాండీ?

శ్రీ పి రంగారెడ్డి అది ఉన్నది

శ్రీ ఎ ఎరుకునాయుడు 'No' అన్నారు

శ్రీ పి రంగారెడ్డి బ్లాకులు ఎక్కువచేస్తున్నారా అంటే లేదన్నాను ఈ సాలూరు తాలూకాలో ఇదివరకున్న బ్లాకునుంచి పంచాయితీసమితి పర్పడింది కనుక 107 ఏజన్సి గ్రామాల్లో 47 గ్రామాలు తొలగించడం జరిగింది అంతకుముందు 107 agency గ్రామాలు పర్పడినప్పుడు అదనంగా ఒక agency block చేయాలని సూచన వచ్చింది కాని మనకి మొత్తం రాష్ట్రానికి 445 blocks కేంద్రప్రభుత్వం నిర్ణయించింది కనుక అదనంగా 446 చేయడానికి వీలు లేకుండా పోయింది అందుకని శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ఇతర బ్లాక్సును తొలగించి agency బ్లాకును ఇమిడిస్తే సరిపోతుందనే అభిప్రాయానికి వచ్చి అక్కడ ఎ తాలూకాలో ఉండే బ్లాక్సును తొలగించడానికి వీలుందో పరిశీలించాలని చెప్పాము ప్రాథమిక పరిశోధనలో బొబ్బిలి తాలూకాలోని 4 బ్లాక్సు ఉన్నాయి వాటిని 3 బ్లాక్సుగా చేస్తే సరిపోతుందనే అభిప్రాయానికి వచ్చారు తరువాత మళ్ళీ పరిశీలిస్తే బొబ్బిలికంటె పార్వతీపురం తాలూకాలో ఉండే బ్లాకుల జనాభా ఎక్కువగా ఉందనేది కనిపించింది కనుక ఆ తాలూకాలో తగ్గించడం ఉచితమేమో అని పరిశీలన చేస్తున్నారు ఈలోగా ఢిల్లీలో జరిగిన Social Walfare Ministers' Conference లో అసలు ఈ agency బ్లాకుల నిర్మాణానికి కావలసిన cretaria ఫలానా విధానాలతో పర్పాటుచేయాలని నిర్ణయించారు ఈ విధంగా తిరిగి agency బ్లాకులన్నీ కూడా పునర్నిర్మాణంచేస్తే అదనంగా agency బ్లాకులు పర్పడాల్సిన అగత్యం పర్పడితే 445 పైగా పోయిన సంవత్సరానికి అంగీకరిస్తారు అనే సూచన ఆ conference లో వచ్చినట్లుగా ఉన్నది అది యదార్థమేనా, ఆవిధంగా చేయవచ్చునా అనేది confirmation కు వ్రాశాము అది వచ్చినట్లయితే మార్పిడి లేకుండా అదనంగా ఒక బ్లాకు పర్పరచడానికి వీలవుతుంది

శ్రీ ఎ ఎరుకునాయుడు ఈ proposals కేంద్రప్రభుత్వానికి వెళ్ళాయాండి ?

శ్రీ పి రంగారెడ్డి కౌనండి

శ్రీ షేక్ మౌలాసాహెబ్ అధ్యక్షా, ఈ బ్లాకులో Equalisation fund అన్నారు పంచాయితీలకు తల ఒక్కంటికి 25 n p ఇచ్చారు Block ఎంత పెద్దదైనా ఏరియా ఎంత పెద్దదయినా, జనాభా ఎంత పెద్దదయినా అన్ని బ్లాకులను Equalisation fund ఒకటే allotment ఇవ్వకుండా తల సరిగా జనాభానిబట్టి, ఆ బ్లాకులకు fund నిర్ణయించడానికి ప్రభుత్వం పూను కుంటుందా ?

శ్రీ పి రంగారెడ్డి Equalisation fund జనాభానిబట్టి జిల్లా పరిషత్తులకు ఇస్తున్నారు వారు ఆ పంచాయితీ సమితులకు సహాయంచేసేటప్పుడు ఆ గ్రామపంచాయితీలు ఏవి ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయో దృష్టిలో పెట్టుకుని జనాభా ప్రాతిపదిక పై లెక్కవేసి ఆ జిల్లాపరిషత్తులద్వారా పంచాయితీ సమితులకు ఇవ్వడం జరుగుతోంది

శ్రీ షేక్ మౌలాసాహెబ్ అధ్యక్షా నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా వెనిగళ్ళ బ్లాకులో ఆ విధంగా జరగడం లేదు జిల్లాపరిషత్తువారికి ఇస్తున్నారు వారయినా ఈరకంగా తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తుందా ?

శ్రీ పి రంగారెడ్డి నేనిదివరకే చెప్పడం జరిగింది పంచాయితీ సమితుల నుంచి వారి కోరికలు తెప్పించి వాటిని పరిశీలించి ఏ యే పంచాయతీలు ఆర్థికంగా వెనుకబడు తున్నాయో, అటువంటి పంచాయితీలు ఎన్ని ఆ పంచాయితీ సమితిలో ఉన్నాయో, వారు చేపట్టే కార్యక్రమం ఏమిటో ఇవన్నీ కూడ దృష్టిలో పెట్టుకొని చయండి అని చెప్పాము వెనిగళ్ళ బ్లాకును ప్రత్యేకంగా జిల్లా పరిషత్తు అన్యాయం చేసింగనేది గౌరవ సభ్యుల అభిప్రాయం అయితే వారు ప్రత్యేకంగా నా దృష్టికి తెస్తే నేను విచారణ చేయించి చెమతాను

శ్రీ ఎల్ లక్ష్మణదాసు ఇప్పుడు బ్లాక్సు విషయంలో ప్రతినియోజక వర్గంలో ఉన్న ఒకొక్కక్క బ్లాకు ఇస్తే ఇపుడు ఉన్న ఖర్చుకూడా తగ్గుతుంది పరిపాలనా విధానం క్రమంగా సాగుతుంది అందుచేత ఆ విషయములో ప్రభుత్వం ఏమైనా తిరిగి ఆలోచిస్తుందా ?

శ్రీ పి రంగారెడ్డి ఇప్పుడు ఇంక తొందరలో ఆలోచించవలసిన అవసరం లేదనుకుంటా నండి

శ్రీ బి అప్పారావు అధ్యక్షా ! ఏజన్సీ పునర్నిర్మాణం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వానికి వ్రాశామన్నారు ఈ బడ్జట్ సంవత్సరములో ఏమయినా పునర్నిర్మాణం జరగడానికి అవకాశం ఉన్నదని మంత్రిగారు భావిస్తున్నారా ?

శ్రీ పి రంగారెడ్డి కేంద్రప్రభుత్వానికి వ్రాయడం ఒకటి తరువాత వాళ్ళు agency బ్లాకు నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు దాని Confirmationకు వ్రాశాము వారి దగ్గరనుంచి వారి అభిప్రాయం వచ్చినతరువాత నిర్దుష్టంగా చేయడానికి వీలవు తుంది

శ్రీ యం నాగిరెడ్డి అధ్యక్షా మంత్రిగారు equalisation fund జనాభా ప్రాతిపదిక పైన అంటున్నారు 25 nP per head 30 nP specially for committees అనేది జనాభా ప్రాతిపదిక కాని equalisation fund రాష్ట్రం మొత్తంమీద పనిచేస్తే కాదండి ఇస్తున్నది ?

శ్రీ పి రంగారెడ్డి నేను చెప్పింది రాష్ట్రం మొత్తం జనాభాను తీసుకుని మనిషికి 25 nP ఏంతున లెక్క వేసి రాష్ట్రప్రభుత్వం ఆయా జిల్లాపరిషత్తులకు ఇస్తోంది అని ఆ పంచాయితీ సమితులకుగాని, జిల్లాపరిషత్తులకుగాని ఇచ్చినపుడు సరిగా ఆ జనాభాను బట్టి రాకపోతే రాకపోవచ్చు ఒక పంచాయితీ ఆర్థికంగా బాగుండి వారే ధనంతో పనులు చేసుకుంటూంటే వారికి ఇచ్చి ఉండకపోవచ్చు కాని ఈ equalisation fund అనేది constitute చేసినపుడు ప్రతి మనిషికి 25 nP చొప్పున జిల్లాపరిషత్తులద్వారా ఇస్తున్నారు

శ్రీ యం సత్యనారాయణరాజు అధ్యక్షా, పార్వతీపురంలో జనాభా తక్కువగా ఉన్నది కాబట్టి మార్చినెలాఖరులో పార్వతీపురం బ్లాకులో election ప్రారంభం కానున్నది కాబట్టి ఆ information వచ్చేవరకు ఇది postpone చేస్తారా ? పార్వతీపురం elections మార్చి 31 లోగా జరగాలి ఇంకా తమరు orders వేయలేదు ఆ information వచ్చేవరకు ఈ Elections Postpone చేస్తారా ?

శ్రీ పి రంగారెడ్డి ఇపుడు చెప్పడం కష్టం గౌరవసభ్యులు నాకు వ్రాయండి పరిశీలన చేస్తాను

శ్రీ పి శ్రీరాములు (దుగ్గిరాల) అధ్యక్షా, Re-delimitation అంగీకరించడం గాని, లేక బ్లాకు సంఖ్య హెచ్చించడానికి గాని ప్రభుత్వం అంగీకరించినా ఇంతవరకు fix up చేసిన బ్లాకులలో Geographical గా చూస్తే చాలాచోట్ల క్రమవిరుద్ధంగా గ్రామా లున్నాయి అటువంటి గ్రామాలను చేర్చి ఆయా బ్లాకులలో మరల సమకూర్చడానికి ప్రభుత్వ దృష్టికి తెస్తే దానిని సరిదిద్దడానికి మంత్రిగారు పరిశీలిస్తారా ?

శ్రీ పి రంగారెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆ విధంగా సరిదిద్దాలనే అభిప్రాయము నాకు లేదు ఎందుకంటే ఇది de-limit చేసినపుడు District Planning Committee లో వారు చర్చించి-ఆ జిల్లా Planning Development Committee లో శాసనసభ్యులు ఉన్నారు వారు ఆ నియోజక వర్గ స్వరూపాన్ని చూచి అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వానికి పంపించడం జరిగింది అది ప్రభుత్వం అంగీకరించింది కాని ఇక్కడా అక్కడా ఏదయినా చాలా వ్యత్యాసం కలిగి జనాభా ఒక బ్లాకులో చాల హెచ్చుగా ఉండి ప్రక్కనున్న బ్లాకులో చాల తక్కువగా ఉంటే కొన్ని కొన్ని గ్రామాలు అవతల ఉంటే, బ్లాకు కేంద్రానికి దగ్గరగా ఉండి ఇటువంటి ప్రత్యేక పరిస్థితులు ఉండి చాల వ్యత్యాసాలున్నపుడు వాటిని సరిదిద్దడానికి ఏదయినా ప్రయత్నం చేయవలసి వస్తే ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది

## *Transfer of Block Headquarters from Nagar Kurnool*

707—

*1375 - (D) Q — *Sri P Mahendranath (Nagar Kurnool - Reserved)* Will the hon Minister for Planning and Information be pleased to state.

(a) whether it is a fact that the Government have recently directed the transfer of the block headquarters from Nagar Kurnool, the taluq headquarters town in Mahaboobnagar district, and

(b) if so, the reasons therefor ?

*Sri P Ranga Reddy*

(a) Yes, Sir

(b) Government ordered the shifting of the Samithi headquarters from Nagar Kurnool to Bijnepally, in deference to the unanimous decision of the Panchayat Samithi to have the headquarters at the latter place, which satisfies the conditions laid down in the rules for the location of the Samithi headquarters

శ్రీ పి మహేంద్రనాథ్ అధ్యక్షా, ఈ Block head-quarters ను మార్చరాదని, దానివల్ల ఆ బ్లాకులో ఇబ్బంది ఏర్పడుతుందని అక్కడ ప్రజలు, గ్రామపంచాయితీలు సర్పంచులు ప్రభుత్వానికి తీర్మానం పంపారనే విషయం వాస్తవమా ?

శ్రీ పి రంగారెడ్డి నావద్దగ్గర ఉన్న సమాచారాన్నిబట్టి అది వాస్తవం కాదండి. పంచాయితీ సమితిలో అక్కడ ఉండే గ్రామపంచాయితీల అధ్యక్షులే

అక్కడ ప్రతినిధులు వారందరూ ఏకగ్రీవంగా ఇది ఉండాలని తీర్మానం చేశారు కనుక గౌరవసభ్యులు చెప్పిన అభిప్రాయానికి రావడానికి ఏమాత్రం ఆధారాలు లేవు

శ్రీ పి మహేంద్రనాథ్ ఈ బ్లాక్ కేంద్రాన్ని నిర్ధారణచేసే నిమిత్తం గవర్నరుగారి పేరుతో ప్రకటించిన జి ఓ 924 ది 8 6-60 నుంచి అనుసరించి తాలూకా కేంద్రం బ్లాక్ పరిధిలో వున్ననూ లేక తాలూకా కేంద్రం పంచాయితీ సమితి కేంద్రంగా ఒకసారి గుర్తింపబడి వున్ననూ లేక బ్లాక్ తన ప్రథమశ్రేణి రెండు సంవత్సరాల గడువును పూర్తిచేసినను లేక తాలూకా కేంద్రమును బ్లాక్ కేంద్రముగా వున్న దానిని మార్చకూడదని ఆ నియమాలలో వుంది ఆ నియమాలను అతిక్రమించి దానిని మార్చటానికి మంత్రిగారికి ప్రత్యేకమైన వత్తిడి ఏమైనా వచ్చిందా ?

శ్రీ పి రంగారెడ్డి మంత్రిగారికి న్యాయమనే వత్తిడి తప్ప ప్రత్యేకమైన వత్తిడి ఏమీ లేదు, నియమాలు అతిక్రమించబడలేదు నియమాలకు అనుగుణంగానే చేయిబడింది

శ్రీ బి అప్పారావు (అనకాపల్లి) ఆ బ్లాకులో వున్న పంచాయితీ అధ్యక్షులందరు అధిక సంఖ్యాకులుకోరిన ప్రకారం చేయాలని మంత్రిగారు చెప్పారు చాలా సంతోషం విశాఖపట్టణం జిల్లాలో తద్విరుద్ధంగా జరిగిందని మంత్రిగారి దృష్టికి తీసుకురాబడింది ఆ సమయంలో పరిషత్ ఇంటర్ఫియర్ అవుతున్నది దానిని సరిదిద్దడానికి మంత్రిగారు ప్రయత్నం చేశారా ? సరిదిద్దారా ?

శ్రీ పి రంగారెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వుండే బ్లాకుల గురించి ఇప్పుడు అడిగితే చెప్పటం కష్టం ఏమైనప్పటికీ విశాఖ జిల్లాలో జరిగినా, మరొకచోట జరిగినా కేవలం అధిక సంఖ్యాకుల అభిప్రాయంపైన ఆధారపడి చేయటం సాధ్యపడదు దానికి నిర్దుష్టమైన నియమాలు వున్నాయి సెంటర్ లో వుండాలి కమ్యూనికేషన్స్ వుండాలి ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ వుండాలి ఇవన్నీ సాటిస్ఫై అయిన తరువాత దానిపై పంచాయితి సమితులు ఏకగ్రీవ అభిప్రాయంతో, అధికసంఖ్యాకుల అభిప్రాయంతో చెబితే దానిని తప్పకుండా సానుభూతితో ఆలోచిస్తాము

శ్రీ వి విశ్వేశ్వరరావు సమితి అధ్యక్షులు యునానిమస్ గా హెడ్ క్వార్టర్స్ ను మార్చాలి అని తీర్మానం చేయటంచేత సమితి నాగిర్ కర్నూల్ నుండి బిజినేపల్లికి మార్చినట్లు చెప్పారు అదే సందర్భంలో మహేంద్రనాథ్ గారు ఆ ఏరియాలో వున్న చాలా గ్రామాలనుండి సర్ పంచ్ లుకూడ కలిసి సంతకాలు చేసినదానిని మార్చకూడదు మారిస్తే ఆ ప్రాంతంలోని ప్రజలకు చాలా కష్ట

మని మహాజర్లు పంపించినట్లు చెప్పారు మంత్రిగారు చెప్పిన దానికి పేరు చెప్పిన దానికి వ్యత్యాసం కనిపిస్తున్నది మంత్రిగారు దానిని పరిశీలిస్తారా ?

శ్రీ పి రంగారెడ్డి పరిశీలించవలసిన అగత్యం లేదు నా దగ్గర ఆ సమాచారం లేనేలేదు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు హెడ్ క్వార్టర్సును జిల్లా పరిషత్ జోక్యం కల్గించుకొని మార్చటానికి అధికారం వున్నదా ?

శ్రీ పి రంగారెడ్డి లేదు

శ్రీ పి మహేంద్రనాథ్ నా దగ్గర ప్లానింగ్ సెక్రటరీగా రిచ్చిన డి ఒ లెటర్ వుంది ప్రజల తరఫున వచ్చిన తీర్మానాలు, పంచాయితీ కమిటీ తీర్మానాలు, మహాజర్లు పుట్టినవి కాని వాటిని ఆలోచించే ఈ తీర్మానం చేశాము అని చెప్పారు మరి మంత్రిగారికి అందలేదని అంటున్నారు దానిని పరిశీలించాలని నా కోరిక

శ్రీ పి రంగారెడ్డి అది వారి కోరిక కదా సరే

శ్రీ పి గోపాలురెడ్డి నియమాలలో పది కండిషన్స్ వున్నాయి 9 కండిషన్స్ సరిపోయినప్పుడు ఒక్క కండిషన్‌కు అంత విలువ ఇస్తున్నారా ? సరిపోయిన 9 కండిషన్స్‌ను త్రోసిపుచ్చి పదో కండిషన్‌ను ప్రభుత్వం తీసుకొని సమితి చేసింది కాబట్టి ఆ ప్రకారం చేస్తున్నామని చెప్పటం సబబా ?

శ్రీ పి రంగారెడ్డి నేను ఇదివరకే చెప్పాను ఇతర కండిషన్స్ అన్నీ సాటిస్‌ఫై అయిన తరువాత అక్కడ వుండే సమితి అభిప్రాయానికి అధికమైన విలువ ఇవ్వటం జరుగుతుంది ఈ కండిషన్స్ ఏమీ సాటిస్‌ఫై కాకపోతే అధిక సంఖ్యాకులు తీర్మానం చేసినంతమాత్రాన అలాచేయటం అనేది జరగకపోవచ్చు

గౌరవసభ్యుడు అటువంటి తీర్మానం బ్లాక్ సమితి చేసిందా ? చేస్తే అది యునానిమస్ తీర్మానమా ? లేక మెజారిటీతో పాస్ అయిందా ? మళ్ళీ ఒపినియన్ ఎందుకు ఛేంజ్ చేసింది ?

శ్రీ పి రంగారెడ్డి యునానిమస్ తీర్మానం అసలు జరిగిన విషయం ఏమిటంటె బిజినేపల్లిలో హెడ్‌క్వార్టర్ ఇల్లే వుండేది తరువాత రూల్ చేశాము ఆ బ్లాకులో తాలూకా హెడ్‌క్వార్టర్స్ వుంటే ఆ తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లోనే బ్లాక్ హెడ్‌క్వార్టర్స్ పెట్టాలని ఆ నియమం క్రింద ఎవరి కోర్కె లేకుండా ప్రభుత్వం అక్కడ పెట్టాలని అనుకొంటే వీరంతా—పంచాయితీ ప్రెసిడెంట్లు అంతా యునానిమస్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేసినందువల్ల ఇతర కండిషన్స్‌ను బిజినేపల్లి సాటిస్‌ఫై చేసినందువల్ల మార్పు చేయటం జరిగింది

*(Mr Speaker in the Chair)*

శ్రీ పి మహేంద్రనాథ్ ఇతర ండిషన్స్ అని మంత్రిగారు అంటున్నారు నియమాలు నా దగ్గరకూడ వున్నాయి దయచేసి ఏ నియమం వర్తిస్తుందో చెప్పాలని కోరుతున్నాను

*Sri P Ranga Reddy* The people of Bijnepalli have offered to donate land to the extent of 5 acres for the construction of office building and staff quarters People have taken efforts in the past in the village development through self helf programme There exist educational facilities upto middle school, medical facilities and primary health centres are also available The population is more than 1500 The general health condition of the village is not subject to any serious epidemic, disease, etc Lastly, it is easily accessible to the people, being centrally situated and connected by roads in all the four directions

*Functions of Marketing Societies*

708—

*627 Q —*Sri M Baga Reddy* (*Zahirabad*) Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(a) whether it is a fact that the Marketing Societies have been performing both the marketing and supply functions for the credit societies and individual cultivators

(b) whether there was any scheme before the Government to link up the functions of credit and marketing and to let the borrower sign the agreement for credit through marketing societies,

(c) if so, whether the Government implemented the same in the State together with the results thereof, and

(d) whether the Government propose to select marketing societies in each district to implement the scheme?

*The Minister for Endowments and Co operation (Sri K Chandramouli)*

(a) Marketing Societies in the State have been undertaking mainly the issue of produce loans, marketing being done early to a limited extent

(b) Yes, Sir

(c) The schemes are being implemented from 1-10-1960 and the results are to be watched

(d) Yes, Sir

శ్రీ యం బాగారెడ్డి ఎక్కడెక్కడ ఇంప్లిమెంటు చేశారు ?

శ్రీ కె చంద్రమౌళి వేరే ప్రశ్న వేస్తే చెబుతాను

శ్రీ యం బాగారెడ్డి బొంబాయి స్టేటులోను మైసూరు స్టేటులోను ఆవిధంగా చేస్తున్నారు ఎక్స్‌పెరిమెంటల్‌గా ఈ స్కీము తీసుకొని సెంట్రల్ బ్యాంక్స్ శాంక్షన్ చేసిన తరువాత మార్కెటింగ్ సొసైటీల ద్వారానే క్రెడిట్ సొసైటీలకు అప్పులు ఇవ్వటంవల్ల మార్కెటింగ్ సొసైటీలకు క్రెడిట్ సొసైటీలకు ఒకవిధమైన సంబంధం ఏర్పడుతుంది ప్రొడ్యూస్ వేసినవి మార్కెటింగ్ సొసైటీలకు రావటానికి అవకాశం వుంటుంది దానివల్ల మార్కెటింగ్ సొసైటీలు డెవలప్ కావటానికి వీలుంటుంది కాబట్టి ఆ విధంగా చేయటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ కె చంద్రమౌళి ఈ రెండు లింక్ చేసి క్రెడిట్ ఇవ్వటానికి ప్రొడ్యూస్ మీద అమ్మకోటానికి డబ్బు ఇవ్వటానికి సెంట్రల్ కోపరేటివ్ సొసైటీలలో ఇచ్చిన క్రెడిట్‌ను తీర్చి మిగిలినది ప్రొడ్యూస్ వున్నవారికి ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాము

### Cold Storages in Co-operative Sector

709—

*836 Q—*Sri M Baga Reddy* Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(a) whether it is a fact that there is a provision for construction of cold storages in Second Five-Year Plan in Co-operative Sector,

(b) if so, whether the State Government submitted any proposal for Cold Storage in Co-operative Sector to the Central Government,

(c) whether it is a fact that the office of the Registrar, Co-operative Societies has received a proposal for cold storage from the Deputy Registrar, Sangareddy for the Potato Growers' Co-operative Society, Zahirabad,

(d) whether it is also a fact that the proposal is pending in Registrar of Co-operative Societies' office since last one year for want of detailed information and

(e) whether the Government propose to expedite the matter ?

*Sri K Chandramouli*

(a) The answer is in the negative

(b) Does not arise

(c) Yes.

(d) and (e) The Deputy Registrar Sangareddy submitted his proposals only in Feb 1960 and as they are incomplete in certain respects he has been asked by the Registrar to send the proposals in a complete form in consultation with the Asst Director of Industries Necessary action will be taken by the Government when concrete proposals are received

శ్రీ యమ్ బాగారెడ్డి కోల్డ్ స్టోరేజ్ స్కీము రెండవ పంచవర్ష ప్రణాళికలో వుందన్నారు రెండవ పంచవర్ష ప్రణాళిక అయిపోయింది ఆ ప్రావిజన్ మూడవ పంచవర్ష ప్రణాళికలో వుంటుందా ?

శ్రీ కె చంద్రమౌళి స్కీము కావాలని ఆ ఒక్కచే వచ్చింది బడ్జెట్‌లో ఇంకా ప్రొవిజన్ చూపలేదు ఆ స్కీము టెక్నికల్ విషయాలను విచారించటానికి ఎసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు పంపటం జరిగింది ఇవన్నీ వచ్చిన తరువాత ఆ స్కీముకు పాసిబిలిటీ వుంటే దానిని అమలు జరపటానికి ప్రయత్నిస్తాము మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రొవిజన్ చూపలేదు

శ్రీ పి యన్ అప్పారావు (పాలకొండ) కేరళలో దీనికి సంబంధించిన 5, 6 ఫ్యాక్టరీలకు గవర్నమెంటు అప్పు ఇచ్చింది అలా మన రాష్ట్రంలోని కోపరేటివ్ చైర్‌మెన్ ఇవ్వటానికి అవకాశం వుండదని చెబుతున్నారు కేరళలో మాదిరి ఇక్కడకూడా కోల్డ్ స్టోరేజ్‌కి డబ్బు అప్పు ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె చంద్రమౌళి మా దగ్గరకు సంగారెడ్డి విషయం వచ్చింది అది ఇన్‌కంప్లీట్‌గా — ఇంకా ఆలోచనలో వుంది టెక్నికల్ విషయాలను చూసిన తరువాత ఫీజిబుల్‌గా వుండి, మంచిగా వుంటే చేయాలనే ఆలోచనలోవుంది

శ్రీ పి నరసింహప్పారావు శ్రీకాకుళం జిల్లాలో ఒక Application పెట్టాము, అది pending లో ఉన్నది

శ్రీ కె చంద్రమౌళి ఆ information లేదు

శ్రీ పి రాజగోపాలనాయుడు ఈ Schemes కు సంబంధించి marketing societies వారు proposals పంపించవచ్చునా ?

శ్రీ కె చంద్రమౌళి ప్రత్యేక ప్రశ్న వేయండి

*Criminals in Rajahmundry Central Jail*

710—

*1522 Q —*Sri P Rajagopal Naidu(Tavanampalle)* Will the hon Minister for Finance and Law be pleased to state

(a) the number of Criminals in Rajahmundry Central Jail at present, and

(b) the number of them convicted in prohibition cases ?

*The Minister for Finance and Law (Sri K Brahmananda Reddy)*

(a) 1923 as on 21-1-1961

(b) 273

శ్రీ ఇ అయ్యపురెడ్డి (నందికోట్కూరు - జనరల్) ఇంతకు ముందు సంవత్సరాలలో ఎంతమంది prisoners ఉన్నారో మంత్రిగారు చెప్పగలరా ! అంతే కాకుండా ఈ రాజమండ్రి Central Jail చాల over crowded గా ఉన్నదనే అభిప్రాయం సర్వసాధారణంగా ఉన్నది అందువల్ల రాజమండ్రి Central Jail లో ఉన్నటువంటి prisoners చాలా మంది సికింద్రాబాద్ కో, వరంగల్ కో మార్చాలని సాధారణంగా వొత్తిడి చేయడం కూడా జరుగుతున్నది - కనుక దీన్నిగురించి మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఉన్నమాట నిజమేనండి జైళ్ళలో కొంచెం over crowding ఉన్నది ఏమి చేయమంటారు

శ్రీ ఇ అయ్యపురెడ్డి ఈ prohibition prisoners ను జైళ్ళలో పెట్టకుండ projects వద్ద work చేయించే దానికి గాని ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఇది మంచి ప్రశ్నే ఈ ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి ఇక్కడ హైదరాబాదు దగ్గర Open Jail అని పెట్టాము అక్కడ ఒక farm లాంటిది నడుస్తున్నది తరువాత నాగార్జున సాగర్ ప్రాజెక్టు దగ్గర left bank canal work చేసేటటువంటి కార్యక్రమంకూడా ఉన్నది అదికూడా శ్రీఘ్రంగా వస్తుంది అని అనుకొంటున్నాను వీళ్ళందరినీ ఈ productive activity లో engage చేయాలని ఉన్నది

మిస్టర్ స్పీకర్ చాలా కేసులలో ఊరికే ఏదో జుల్మానాలు వేసి వదలి పెడుతున్నారట కదా మీ మేజిస్ట్రేట్స్ - దానితో వారికి లక్ష్యం లేదు అట ఏమంటారు ?

*Sri K Brahmananda Reddy* As a Minister, I cannot interfere with the functions of the Judiciary, Sir

శ్రీ పి రాజగోపాలనాయుడు అసలు ఈ జైళ్ళలో ఒకేచోట వంటశాల ఉన్నది అందువల్ల సగము రాత్రిలో మొదలు పెడితె 10 గంటలకుగాని అన్నము కాదు అది poisonous గా అయిపోతున్నది మేము ఉన్నప్పుడు కూడా మాకు అటువంటి అనుభవం ఉన్నది అందువల్ల ఒక్కొక్క block కు ప్రత్యేకంగా ఒక kitchen ఏర్పాటు చేస్తారా, వారైనా చేసుకొనేదానికి వీలుగా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి తమకుకూడా తెలుసును, అధ్యక్షా ఇది అసాధ్యమైనటువంటి విషయమని

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షా ఇప్పుడు నాగార్జునసాగర్ దగ్గర అక్కడక్కడ కొంతమంది ఖైదీలను తీసుకొనివచ్చి వారిని పనులలో పెడుతున్నారు సంతోషమే కాని వారికి ఏదైనా remuneration కొంచెము హెచ్చుగా ఇచ్చినట్లయితే వారు శ్రద్ధగా పనిచేయడానికి వీలుగా ఉంటుంది ఇప్పుడు four days కు ఏదో half a rupee ఇస్తున్నారు అట్లుకాకుండా, వారిచేత ఎక్కువ work చేయించి ఎక్కువ ఇచ్చేటట్లు చేయిస్తారా ?

మిస్టర్ స్పీకర్ ఎవరికి ! prohibition cases వాళ్ళకా లేక అందరికా ?

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అందరికీ

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఇప్పుడు నాగార్జునసాగర్ క్రింద పనిచేసినా, లేక open jails లో పనిచేసినా అది prohibition cases వాళ్ళకే పరిమితం చేయలేదు అందరి prisone s కు at the discretion of the Inspector General of prisons ఇది ఇవ్వబడుతుంది వాళ్ళ ఖర్చులు, అవన్నీ చూచుకొన్న తరువాత వాళ్ళకు అదనంగా ఇవ్వగలిగిన శక్తి ఉంటే, ఇవ్వాలని ఆలోచన ఉన్నది

## *Hindu Nesan Magazine*

711--

*982 Q —*Sri K Venkata Reddy [Put by Sri S V K Prasad]* Will the hon Minister for Home be pleased to state

(a) whether the Government are aware of the fact that a fortnightly magazine by name 'Hindu Nesan' from Madras is under circulation in this State with obscene and indecent language, and

(b) if so, whether the Government propose to put a ban on its circulation in this State?

*The Minister for Home (Sri M Narasinga Rao)*

(a) Yes, Sir

(b) No, Sir

శ్రీ కె వెంకటరెడ్డి (నందిపాడు) 'No' అన్నారు ఇక్కడ అంటె ఈ రాష్ట్రములో ఆ పత్రిక అమ్మలేదనా ?

శ్రీ ఎం నరసింగరావు దానిని ban చేయడానిక ఎమైనా proposal ఉన్నదా అని అడిగారు Ban చేయజాలమని మనవిచేశాను

మిస్టర్ స్పీకర్ ఈ పత్రిక ఏదో పిచ్చిపత్రిక అని చాలా obscene and indecent language తో publish చేస్తున్నారు అనేది తమ notice కు వచ్చిందా ?

ఎం నరసింగరావు ఇక్కడకూడా కొన్ని districts లో ఆ పత్రిక ప్రచారములో ఉన్నది కాని, దానిని ban చేసే విషయంలో ఇప్పుడు ఉన్న Acts ను బట్టి అది ప్రభుత్వానికి వీలులేదు ఎవరిమీదనైనా defamatory గా వ్రాసిఉంటే Indian Penal Code క్రింద కేసు పెట్టవలసి యుంటుంది అదీ ఉన్న పరిస్థితి అయినప్పటికినీ, ఈలాంటి journalism ను curb చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది ఈ విషయంలో ఒక బిల్లుకూడా తయారుచేయబడింది అది రాబోయే session లో తీసుకురావలెనని ప్రభుత్వము అనుకొన్నది

శ్రీమతి సి అమ్మన్నరాజా (అత్తిలి) అసలు మనకు దానిమీద ఏమీ అధికారం లేదా ఎటువంటి పత్రికలు వచ్చినా వాటిని allow చేయడమేనా ? ఈ paper చూశారా, ఎంత అన్యాయంగా ఉందో ? అటువంటప్పుడు దానికి ఏమీ చేయలేని నిస్సహాయతేనా మంత్రిగారు చెప్పగలిగేది అని అడుగుతున్నాను

శ్రీ ఎం నరసింగరావు ఈ పత్రికను చూశాను వరంగల్‌లో ఆ పత్రిక ఈమధ్య వచ్చిఉండెను అది చాలా చెండాలంగా indecent గా defamatory గా బొమ్మలతో అచ్చువేస్తున్నారు దీని విషయంలో కొన్ని representations వచ్చినతరువాత ప్రభుత్వము దీనిని examine చేసింది Examine చేసిన తరువాత, it has been opined that Government has no power under the provisions of law relating to newspapers either to ban

a newspaper or prohibit its circulation in the State on the ground that it publishes a defamatory matter

మిస్టర్ స్పీకర్ Defamatory సరే indecent గా ఉంటే ?

శ్రీ ఎం నరసింగరావు అవన్నీ ఆలోచించాము

మిస్టర్ స్పీకర్ అందులో చాల indecent గా బూతులు మరీ జనరల్ గా వేస్తే Ban చేయడానికి scope ఉన్నదా లేదా ?

శ్రీ ఎం నరసింగరావు Ban చేయజాలరు అనేటటువంటి అభిప్రాయానికి వచ్చింది కాని అటువంటి journalism ను curb చేయడానికిగాను ప్రభుత్వము కొన్ని powers తీసుకోవలసి యుంటుంది ఈమధ్యనే మద్రాసు ప్రభుత్వము ఒక Act చేశారు అటువంటి Act మనము ఒకటి చేయవలెననే ఉద్దేశం ఉన్నది

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) Obscenity Act క్రింద ఎందుకు గాను వారిని prosecute చేయలేదు ?

శ్రీ ఎం నరసింగరావు Under Section 500 of I P C దానికి concerned persons ఉండవలెనని ఉన్నది

శ్రీ పి సుందరయ్య Obscenity Act క్రింద, ఆ పత్రికను అమ్మే వారిని, ప్రదర్శించేవారిని ఎందుకు prosecute చేయకూడదని ? ఇంకొక రాష్ట్రములో publish అయి వస్తే, వాళ్ళమీద proceed కాకూడదు గాని, మన రాష్ట్రములో అమ్మినవారిని, book stalls లో పెట్టినవారిని ఎందుకు prosecute చేయకూడదు ?

మిస్టర్ స్పీకర్ Obscenity Act ఏమిటో రామకృష్ణరాజుగారూ మీరు చెప్పండి

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు (వడమల్ పేట్) ఇప్పుడు ఉండే Act ప్రకారం ban చేయడానికి వీలులేదని ప్రభుత్వంవారు బాహాటంగా చెప్పితే ఇంకా విచ్చలవిడిగా అది ఐపోతూంది కాబట్టి ఇప్పుడు ఉండేదాన్ని అయినా హద్దుచేయడానికి ప్రభుత్వం steps తీసుకొంటుందని మంత్రిగారు చెప్పుతారా?

శ్రీ ఎం నరసింగరావు మనవిచేశానుకదా ఆ Steps తీసుకొంటుంది ఇప్పుడు కొన్ని స్థలాల్లో ఈ paper ను represent చేసేవాళ్ళపైన action తీసుకొన్నాము

మిస్టర్ స్పీకర్ దేనిక్రింద ?

శ్రీ ఎం నరసింగరావు ఏదో Act క్రింద–తరువాత ఈలాంటి journalism కు encouragement దొరకకుండా ఒక special power ప్రభుత్వానికి ఉండవలెనని మనవిచేస్తున్నాను దానికి సంబంధించిన బిల్లు ఎచ్చే session లో తప్పకుండా తెస్తున్నాము

మిస్టర్ స్పీకర్ వచ్చే session లో తప్పకుండా పెట్టండి

### Protein Production Plant

712—

*917 Q —Sri Vavilala Gopalakrishnayya Will the hon Chief Minister be pleased to state

(a) whether the Government placed a claim for a plant for production of Protein rich out of the two alloted by the United Nations International Children Emergency Fund,

(b) if so, the amount of the profit and other details, and

(c) if not, whether the Government propose to prefer a claim for one of them ?

*The Chief Minister (Sri D Sanjivayya)*

(1) It is not clear to what exactly the Member refers to in the question If, however, the reference is to the proposed Integrated Milk Supply Scheme to be started with the UNICEF aid, the answer to item (a) is in the negative

తరువాత (b) లో, ఆ project కు 3 కోట్లు 50 లక్షలు ఖర్చు అవుతుంది అయితే అది milk project అవునో కాదో గోపాలకృష్ణయ్యగారు చెప్పాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అసలు milk దాంట్లో భాగమే కాని, అసలు protein తయారుచేసేదానికి, United Nations వాళ్ళు మూడు ప్రణాళికలు ఇండియాలో వేయాలని ఆలోచిస్తున్నారు దాంట్లో మనం కూడా ఏమైనా claim చేయడం అవసరం అని ఏదైనా చర్చవస్తుందా ?

శ్రీ డి సంజీవయ్య ఈ Integrated Milk Supply Schme కాకుండా అది వేరేనా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య Milk protein లో భాగమే నండి అది కాకుండా protein తయారుచేయడానికి ప్రయత్నిస్తున్నారు,

ఇప్పుడు milk protein చాలడంలేదు కనుక వీరు protein తయారుచేయడానికి ఆలోచిస్తున్నారు United Nations వాళ్ళు ఇండియాలో మూడు projects పెట్టడానికి నిర్ణయించినారు

శ్రీ డి సంజీవయ్య ఇదివరకు బెజవాడలో, హైదరాబాదులో ఉన్నటువంటివేనో అనుకొన్నాను అదికాదు వేరే ఏదో మూడు schemes అని అంటున్నారు అవి ఏ స్కీమ్సో కనుక్కొని అందులో ఒకటి మనకు రావడానికి ప్రయత్నం చేస్తాము

### *Hospitals in Medak District*

713—

*319 (1219) Q —*Sri Basawa Manaiah* (*Andole*) Will the hon Minister for Health and Medical be pleased to state

(a) the number of hospitals, Taluk wise in Medak District newly opened during 1960 ,

(b) the number of Primary Health Centres with Doctors Taluk-wise ; and

(c) is it a fact that the Ryots of Ismail Khanpet submitted an application to the Health Minister on 26-5-1960 for sanctioning one Hospital ?

*The Minister for Health and Medical* (*Sri P V G Raju*)

(a) No new hospitals been have opened in Medak District so far during 1960

| | | |
|---|---|---|
| (b) 1 | Primary Health Centre, Mirzapur Zaheerabad Taluk. | Dr M Gopalakrishna Chetty, M B. B S. |
| 2 | Primary Health Centre, Sadasivapet Sangareddy Taluk | Dr Iftekar Hussain Farooqui, M B. B S. |
| 3 | Primary Health Centre, Shivampet Narasapur Taluk | Dr P Jeevajee, M B B. S. |
| 4 | Primary Health Centre, Pelkur Andole(Jogipet) Taluk. | Dr. C Bhoom Reddy, M B B. S |

| | |
|---|---|
| 5 Primary Health Centre, Negadampalli, Zaheerabad Taluk | Dr. V Laxman Reddy, M B B S |

(c) The ryots of Ismail Khanpet submitted a petition to Minister (Health and Medical) through Sri Basawa Manaiah on 25 5-'60 for the opening of a hospital in the village

*X-Ray Plant at the Government Haspital, Narsapur*

714—

*821 Q —*Sri M Nagi Reddy* Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether it is a fact that the X-Ray plant installed at the Government Hospital-Narasapur in 1958 through Government aid and public donations, has fallen into disuse on account of its becoming out of order, and

(b) if so, the action taken thereon ?

*Sri P V G Raju*

(a) and (b) As the information is not readily available it is being collected and will be placed on the Table of the House as soon as possible

*Scheduled Tribes Welfare Financial Corporation in Telangana*

715—

*506 (1464) Q —*Sri P V Narasimha Rao (Mantheni)* Will the hon Minister for Social Welfare be pleased to state

(a) whether the benefits of the Scheduled Tribes Welfare Financial Corporation have been extended to any areas in the Telangana region,

(b) If so, which are those areas,

(c) if not, the alternative steps taken or are proposed to be taken for rendering adequate financial assistance to the Tribal populations of Telangana region and

(d) the quantum of special financial assistance given to the tribal population of Mantheni taluk, Karimnagar District ?

*The Minister for Social Welfare (Smt Masuma Begum)* :

(a) Not yet

(b) Does not arise

(c) The second Member of the Board of Revenue Sri K N Anantaraman, I C S, has been appointed as Special Officer to examine the working of the Andhra scheduled Tribes Cooperative Finance and Development Corporation One of the terms of reference is what should be the Government's policy regarding the extension of the Corporation's activities to the scheduled areas of Telangana region or setting up a similar but independent Corporation in the Telangana region

(d) A Statement is placed on the Table of the House

**STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE**

*Details of Financial Assistance given to the Tribals of Manthem Taluk, from 1956-60*

| S No | Item | 1956-57 | 1957-58 | 1958-59 | 1959-60 |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | Supply of plough bullocks | 3900 | 3900 | 1800 | 3600 |
| 2 | Purchase of Fodder | 50 | — | — | — |
| 3 | Purchase of Manure | 50 | — | — | — |
| 4. | Well Sinking | 1200 | 1000 | 1400 | 1000 |
| 5 | Seed and Agricultural Implements | 490 | 1000 | 600 | 800 |
| 6. | Scholarships to school-going Children | 1314 | 1204 | 1472 | 871 |
| 7 | Co-operative Society | — | — | 2000 | — |
| 8 | Colonisation | — | — | — | 30430 |
| 9 | Sheep & Mich Buffaloes | — | — | — | 2000 |
| | | 7,004 | 7,104 | 7,272 | 38,701 |

*Note* Besides the above (4) Day Schools and (1) Night School and (2) Handicraft Centres are being run in the tribal areas of Manthem Taluk

*Sri P V. Narasimha Rao* How long is this enquiry likely to take?

*Smt Masooma Begum* I cannot indicate the exact time, but it will take some time The report is being looked into and some time will be taken

شری کے ال نرسمہا راؤ ۔ اپنے اسٹیٹ کے دوسرے شڈولڈ ایریار
رہلے وہ ایکٹ لاگو ہو کر چالو ہے تو ملدگاہ کیلئے کریں لاگو نہیں
کیا گیا ؟

شریمتی معصومہ بیگم ۔ ایک جگہہ تجربہ کیا گیا ہے وہاں ہم کو کامیابی
ہوئی ہے اس لیے ہم چاہتے ہیں کہ اور بھی ایریار میں چلائیں وہاں جب
ہوگا تو ملدگاہ کیلیے بھی غور کیا جاوےگا ۔

*Sri P V Narasimha Rao* Sir, I woul like to know if any alternative arrangement has been made to give loans to the tribals of Telengana, pending a final decision in the matter

*Smt Masooma Begum* Notice may be given, Sir

## *House sites to the Harijans in Visakhapatnam District*

716—

*1387 Q —*Sri G Suryanarayana (Gajapathinagaram - Reserved)* Will the hon Minister for Social Welfare be pleased to state

(a) the extent of land assigned for house-sites to the Harijans in Vasakhapatnam District during 1959-60, and

(b) the names of the taluks together with the villages therein in which the land was given ?

*Srimathi Masuma Begum*

(a) an extent of Ac 41 81 was acquired for house sites to the Harijans in Visakhapatnam District during 1959-60 and action is being taken by the Additional District Social Welfare Officer, Visakhapatnam to assign the land.

(b) The following are the names of the taluks and the villages where the lands are acquired

| Taluqs | Villages |
|---|---|
| 1 Vizianagaram | 1. Pedamajjipalem |
| 2 Elamanchili | 2 Payakaraopeta |

| | |
|---|---|
| 3 Narasipatnam | 3 Manyapuratla |
| | 4 Yeakabhupathi Agraharam |
| | 5 Jogampeta, H/o Golugonda |
| 4 Bheemilipatnam | 6 Peddipalem |
| | 7 Tagarapuvalasa |
| | 8 Savaravilli |
| 5 Srungavarapukota | 9 Vizinigiri |
| | 10 Dharmavaram |

శ్రీ జి సూర్యనారాయణ ఇళ్ళ స్థలాలు యిచ్చిన గ్రామాలలో వారికి యింకా పట్టాలు యివ్వలేదు ఇళ్ళు నిర్మించుకొనుటకు వారికి తక్షణమే పట్టాలు యిస్తారా ?

*Mr Speaker* Pattas have not been given—?

*Smt Masooma Begum* It is a different thing in every case, Sir For instance, in Pedamajjipalem, the report as to the taking of land is awaited So, like this, the delays are due to different causes In Payakaraopeta, the lay-out plan is pending approval by the Director of Town Planning In Manyapuratla, the lay-out was approved but it is pending with the Special Deputy Surveyor for demarcating the sites with owners and with the Special Revenue Officer for taking applications for assignment of the sites

శ్రీ జి సూర్యనారాయణ భూమిని తీసుకొనుట గతసంవత్సరం అయిపోయినది తాశిల్దారుకు తఖీదుకూడ పంపారు అయితే పట్టాలు సోషల్ వెల్ఫేర్ వారి ద్వారా పంపుతారని చెబుతున్నారు అక్కడ గృహాలు నిర్మించుకొనుటకు వెంటనే పట్టాలు యిస్తారా ?

*Mr Speaker* You did not take back the lands owing to any circumstances?

*Smt Masooma Begum* There are certain formalities For following the procedure laid down in the Land Acquisition Act, for assigning house-sites to Harijans, time is being taken and the land acquired cannot be assigned to Harijans immediately after possession, because so may formalities have to be performed

*Mr Speaker* So, as early as possible, formalities will be completed

*Smt Masooma Begum* Time taken in dealing with the land acquisition usually is from 8½ to 9 months

## *Removal of Records of the Office of the Director of Agriculture*

717—

*980 Q —*Sri K Venkata Reddy* Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) whether it is a fact that the records in the Office of the Director of Agriculture were thrown out by the owner of the building in Decemcer 1959, and

(b) if so, the reasons therefor ?

*The Minister for Agriculture and Labour (Sri N. Ramachandra Reddy)*

(a) No, Sir

(b) This does not arise

శ్రీ కె వెంకటరెడ్డి ఈ విషయం అన్ని పత్రికలలో వచ్చింది అప్పుడు అసెంబ్లీకూడ ఉన్నది ఆ కేసు రికార్డ్సు బయట పారేయటం జరిగింది కట్టలు కట్టిన-ఆఫీసు ఫైల్సు హైదరాబాదులో ఆఫీసుముందు పడియుండుట నేను కూడ చూచాను అందరికీ తెలుసు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఆ యింటి యజమాని పారేశాడా అంటే 'లేదు' అని జవాబు యిచ్చారు అవి కోర్టువారు బయటపెట్టించారు

శ్రీ కె వెంకటరెడ్డి కోర్టువారు బయట పారేయటానికి కారణాలు ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ మొండికేసి కూర్చున్నారు

శ్రీ యన్ రామచంద్రారెడ్డి Stay Order తెచ్చాము $\frac{1}{3}$ భాగము బిల్డింగ్ మన కంట్రోల్‌లో ఉన్నది, $\frac{1}{3}$ భాగము వారి కంట్రోలులో ఉన్నది

## *District Marketing Committee, Krishna*

718—

*1107 Q —*Sri V Visweswara Rao* Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) whether it is a fact that the Government removed the President, District Marketing Committee, Krishna , and

(b) if so, the reasons ?

*Sri N. Ramachandra Reddy*

(a) Yes, Sir.

(b) The President failed to convene a meeting of the Krishna Marketing Committee as per the requisition of seven members of the Marketing Committee on or before 1—9—1960 as required by bye-law '4' of the Marketing Committee and inspite of instructions from the Government

శ్రీ వి విశ్వేశ్వరరావు అధ్యక్షా, హైకోర్టులో రిట్ వేయటము, ఆ ప్రెసిడెంట్‌ను రిమూవ్ చెయటం సరైనదికాదని హైకోర్టు జడ్జిమెంట్ ఇవ్వటము జరిగిందనే విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి తెలుసును

శ్రీ వి విశ్వేశ్వరరావు ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ఆ ప్రెసిడెంట్‌ను రిమూవ్ చేసిందని, అది సరైనదికాదని, ప్రభుత్వం చట్టప్రకారంగా తిరిగి అతన్ని ప్రసిడెంట్‌గా తీసుకోవాలని హైకోర్టు తీర్పుఇచ్చింది చట్టంలో ఏ ప్రొవిజన్‌ను ఉల్లంఘించాడని ప్రభుత్వం ఆ ప్రెసిడెంట్‌ను రిమూవ్‌చేసిందో చెబుతారా ?

*Sri N Ramachandra Reddy* For the non-observance of the provisions of bye-law 4 of the bye-laws of Krishna Marketing Society

మిస్టర్ స్పీకర్ రిట్ వచ్చినతరువాత ప్రభుత్వం ఆ ప్రెసిడెంట్‌ను ఉంచారా ? లేక తీసివేశారా ? ఇప్పుడు పరిస్థితి ఎట్లా ఉన్నది ?

*Sri N Ramachandra Reddy* It is being examined by the Law Department

*Mr. Speaker* So, he continues as President ?

మిస్టర్ స్పీకర్ హైకోర్టు జడ్జిమెంట్‌ప్రకారం తిరిగి ఆయనను ప్రెసిడెంట్ పదవిలో ఉంచారా లేదా ?

*Sri N Ramachandra Reddy* Orders will be passed now.

శ్రీ పి సుందరయ్య హైకోర్టు జడ్జిమెంట్ ఎన్నిరోజులక్రితం వచ్చింది ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఆ వివరాలు నా దగ్గర లేవు బహుశా 45 రోజులై ఉండవచ్చును

మిస్టర్‌స్పీకర్ 45 రోజులైతే—ఇంకా అతడిని ప్రెసిడెంటుగా తీసుకో లేదా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి లా డిపార్ట్ మెంట్ కు పంపించాము అక్కడ ఆలస్యము అయినది

శ్రీ పి సుందరయ్య హైకోర్టు జడ్జిమెంట్ వెంటనే అమలుజరపకుండా లా డిపార్ట్ మెంట్ హైకోర్టుమీద కూర్చొనే హక్కు ఉన్నట్లు గవర్నమెంట్ భావిస్తోందా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఆ ఫైల్ నాదగ్గరకు వచ్చి రెండుమూడు రోజులైనది ఆ జడ్జిమెంట్ ఇంప్లిమెంట్ చేయవలసిందని ఆయనను ప్రెసిడెంట్ గా ఉంచవలసిందని ఉత్తరువులివ్వటం జరిగింది

శ్రీ పి సుందరయ్య హైకోర్టు జడ్జిమెంటును ఒకటిన్నర నెలలదాకా ఇంప్లిమెంటు చేయకుండా ఉన్న (రెస్పాన్సిబుల్) ఆఫీసర్ పైన ప్రభుత్వం ఏ చర్యతీసుకొన్నదో చెబుతారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఆ జడ్జిమెంటు సర్టిఫైడ్ కాపీలు రావటానికి కొంత జాప్యం జరిగింది అందువల్ల ఆలస్యం అయింది

శ్రీ పి సుందరయ్య హైకోర్టు రిట్ ఇచ్చిన తర్వాత — దానిని వెంటనే అమలుజరుపనందుకు రిట్ వేసిన కన్సర్న్ డ్ పార్టీ కంటెంప్టు ఆఫ్ ది కోర్టు గవర్నమెంటుమీద వేస్తే ఏంచేసేది ?

మిస్టర్ స్పీకర్ వేయవచ్చునో లేదో అది వేరే విషయము అది లీగల్ క్వశ్చన్

## *Virginia Tobacco Market*

719—

*1161 Q —*Sri S Kasi Reddy [Put by Sri V Visweswara Rao)* Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) whether the depression is continuing in virginia tobacco market

(b) if so, the quantity of tobacco that still remained unsold , and

(c) the steps proposed to be taken by the Government in this regard ?

*Sri N Ramachandra Reddy*

(a) There is no depression in the Virginia Tobacco market at present to any appreciable extent

(b) Only low grades of about 10 million lbs of Tobacco are undisposed off which is a common feature every year

(c) The Government of India have been addressed to explore foreign markets for these low grades of tobacco

ఈ ప్రశ్న చాలారోజులక్రితం వేయబడింది జవాబుకూడ చాలా రోజుల క్రితమే గవర్నమెంటు పంపటం జరిగింది ఇప్పుడు స్టాక్స్ అన్నీ డిస్‌పోజ్ అఫ్ అయినవి

శ్రీ వి విశ్వేశ్వరరావు మంత్రిగారు గతసంవత్సరం సీజన్ గురించి చెప్పారు ఈ సంవత్సరం అప్పుడే సీజన్ ప్రారంభం అయినది 'మంచిగ్రేడ్ పొగాకుకు కూడ సరైన ధర ఇవ్వకపోవటం, లో గ్రేడ్ పొగాకు అసలు కొనటానికే అంగీకరించకపోవటం జరుగుతున్నది ఇప్పటి సీజనుయొక్క పరిస్థితి గురించి కూడ మంత్రిగారు చెబుతారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఈ సంవతరం పంట గురించి గౌరవసభ్యులు సెలవిచ్చారు త్వరలోనే చర్యలు తీసుకొంటాము

*Kirlampudi Sugar Mills Ltd*

720—

*1370 Q —*Sri Peketi Thammi Raju* [*Put by Sri Vavilala Gopalakrishnayya*) Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) whether the management of the Kirlampudi Sugar Mills, Ltd in East Godavari District are making payment of the price in time as per the orders of the Government to the ryots in Pitnapuram Taluq who supply sugarcane to the said Mills,

(b) if not, the action taken by the Government in this regard,

(c) whether the Government are in receipt of any complaints in this regard from the ryots or the Sugar cane Growers, Association, and

(d) if so, the action taken by the Government thereon ?

*Sri N Ramachandra Reddy*

(a) No, Sir.

(b) Every possible action was taken by the Agriculture Department to arrange early payment of cane dues to the cane suppliers by the Kirlampudi Sugar Mills Ltd, Pithapuram

(c) Yes, Sir

(d) The Deputy Cane Commissioner was depued to visit the place and settle the matter

### *Sugar Cane Cess*

721—

*1374 (W) Q — *Sri Vavilala Gopalakrishnayya* Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) the amount of Sugarcane Cess realised for the year 1958 59, 1959 60 up-to-date,

(b) and how it was spent,

(c) whether any amount has been taken into general revenues, and

(d) if so, how much?

*Sri N Ramachandra Reddy*

| | Year | Rs |
|---|---|---|
| (a) | 1958-59 | 63,74,402 |
| | 1959-60 | 60,09,649 |
| | 1960 61 | Particulars are not available as collection is under progress. |

(b) (c) and (d) The Sugarcane Cess amount is being merged with the General Revenue and consequently there is no separate cess fund

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా! "దానిని మేము జనరల్స Account లో కలపకుండా వేరే ఉంచుతామని" ఇదివరకు ప్రభుత్వము వారు చెప్పారు కాని యీ నాడు మంత్రిగారు "అది జనరల్ ఎకౌంట్‌లో కలుపుతున్నాము గాని, దానికి ప్రత్యేక ఎకౌంట్ పెట్టలేదు" అని జవాబు చెప్పారు దానికి సంబంధించిన బిల్లు మన శాసనసభ ముందుకు వచ్చినపుడు, అది మన మని బిల్లుయేనా, అని మేము అడిగినపుడు "అది ఒక కంట్రిబ్యూషన్‌గా తీసుకొంటున్నాము, ఆ డబ్బు ప్రత్యేకంగా ఆ పర్పస్‌కే ఖర్చు పెట్టబడుతుంది గనుక, గవర్నమెంట్ ఎకౌంట్‌లోకి రాదు కన్‌సాలిడేటెడ్ ఎకౌంట్‌లోకి రాదు కాబట్టి అది మన బిల్లు కాదు" అని ఆర్గ్యూ చేశారు కాని ఈ రోజున

అది జనరల్ ఎకౌంట్‌లో కలుపుతున్నామని చెబుతున్నారు దానిని జనరల్ ఎకౌంట్‌లో ఏ హెడ్ క్రింద పెడుతున్నారు ?

శ్రీ ఎన్ రామచంద్రరెడ్డి కలెక్ట్ చేయబడుతున్న సెస్ జనరల్ ఎకౌంట్‌లో మెర్జి అవుతుందని నేను ఇదివరకే మనవి చేశాను ఇదే ఇప్పుడు కూడ మనవి చేస్తున్నాను గౌరవ సభ్యులు సూచించిన ప్రకారంగా అక్కడి రోడ్సుకొరకు గత సంవత్సరము కంటె ఈ సంవత్సరము హెచ్చు కేటాయింపు చేస్తున్నామని కూడ ఇదివరకే మనవి చేశాను

మిస్టర్ స్పీకర్ జనర ఎకౌంట్‌లోనే — అక్కడి రోడ్స్ నిర్మాణము కొరకు ఒక ప్రత్యేక హెడ్డింగ్ క్రింద వేస్తున్నారా ? లేక జనరల్ ఎకౌంట్‌లో కలిపి వేస్తున్నారా ?

శ్రీ పి సుందరయ్య ఆంధ్రప్రదేశ్‌లో సుగర్ కేన్ సెస్సు క్రింద వసూలయ్యే ఒక కోటి ఐదు లక్షల రూపాయలు ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ ఆదాయం క్రింద చూపించారు

మిస్టర్ స్పీకర్ ప్రత్యేకంగా అక్కడి రోడ్స్ నిర్మాణముకొరకు సెస్సు వేస్తున్నామని చెప్పి ఇండస్ట్రీట్ డిపార్ట్‌మెంట్ ఆదాయం క్రింద చూపిస్తే ఎట్లా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఆ ప్రాంతంలోని రోడ్స్ అభివృద్ధికొరకు కేటాయించిన మొత్తంకంటె ఇంకా హెచ్చు డబ్బు ఆ సెస్సుఫండ్‌లో ఉంటే ఆ మిగిలిన డబ్బును వేరే రోడ్స్‌కు ఉపయోగించటము అవుతుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సెస్సురూపంలో వసూలు చేస్తున్న డబ్బును ఏ ఎకౌంట్ క్రింద జమకట్టారు ?

మిస్టర్ స్పీకర్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటు క్రింద

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య , ఆ డబ్బును గవర్నమెంట్ ఎకౌంటులో జమకట్టకూడదని సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది ఆ డబ్బును స్పెషల్‌గా ఉంచాలని జడ్జిమెంట్ ఇచ్చింది దానికి సంబంధించిన బిల్లు మనీ బిల్లు అవునా, కాదా అన్న చర్చ ఇక్కడ జరిగినపుడు, ఆ డబ్బును జనరల్ ఎకౌంట్‌లో కలపరని అన్నారు ఇప్పుడు గవర్నమెంటు ఎకౌంటులో కట్టుకుంటున్నామని చెబుతున్నారు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి గతసారి నేను మనవి చేసినపుడు, సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటురాలేదు సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటు యీ మధ్య వచ్చిందండి

ఇప్పుడు దానిపైన పరిశీలన జరుగుతున్నది ఇప్పుడు దానినిగురించి ఆలోచన జరుగుతున్నది అది లాడిపార్టుమెంటుకు పంపించాము

శ్రీ పి సుందరయ్య సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ ఏ తారీఖున వచ్చింది ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఆ తారీఖు నాకు జ్ఞాపకం లేదు

శ్రీ పి సుందరయ్య సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ నాలుగు నెలల క్రితం వచ్చింది మన బడ్జెట్‌ను ఫిబ్రవరి 20 వ తేదీన ప్రవేశపెట్టారు ఈరోజు తయారుచేసి మనముందు పెట్టిన బడ్జెటులో ఆ డబ్బును ఇండస్ట్రీస్ పద్దుక్రింద జమకట్టినట్లు ఉన్నది ఇంత చిన్న పొరపాటు అయినా ఎందుకు చేశారు ? సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ ఇచ్చినప్పటికీ, హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ డిపార్టుమెంటు తన ఇష్టం వచ్చినట్లు చేయటమేనా గవర్నమెంట్ విధానము ?

మిస్టర్ స్పీకర్ ఒక పర్టిక్యులర్ పర్పస్‌కొరకు సెస్ రూపంలో వేరే వసూలు చేస్తున్నారు గనుక, ఆ డబ్బును జనరల్ ఎకౌంట్‌లో చేర్చకూడదు అని నేను ఇదివరకు రూలింగు ఇస్తే — దానిని మళ్ళీ జనరల్ ఎకౌంట్‌లో చేర్చుతున్నామంటే — నా రూలింగు రాంగా ? సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తర్వాత ఇంకా ఎగ్జామినేషన్ ఏమిటి ?

So, the Government is acting against all principles of taxation What is the examination of this Supreme Court judgment ? What is the position ? If that is the way, it is really bad

*Sri P Sundarayya* Are we to conclude that the Law Department is superior to the Supreme Court or the Speaker of the House and the Government will persist in that attitude in future ?

*Sri N Ramachandra Reddy* There is no question of persistence, Sir We will implicitly obey the orders of the Supreme Court or any Court We have to get it examined and we will have to consult the Department Is it not ? Then afterwards, it will be implicitly obeyed , there is no question of postponing or disobeying

*Mr Speaker* I do not know why the Department has kept this matter for four months Why should it be done so, when there was so much of discussion and it was settled that it is a separate fund, separately taxed and separately collected for a specific purpose Why the Law Department keeps it without caring for the discussion in the Assembly and the ruling of the

Speaker It amounts to the contempt of the Speaker Therefore, the Government has to do it immediately

*Sri N Ramachandra Reddy* It will be taken note of

### *Allotment of money by the All India Khadi and Village Industries Board*

722—

*744 Q —*Sri V Visweswara Rao* Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) whether the All India Khadi and Village Industries Board allotted one crore and twenty lakhs to the State during 1959 60,

(b) if so, was the amount distributed to the various districts, and

(c) if so, how much was given to each district?

*The Minister for Small Scale and Cottage Industries and Excise (Sri K Lakshman Bapuji)*

(a) The Commission has tontatively allotted Rs 1,18 93,740 to Khadi Board for 1960-61.

(b) and (c) No District-wise allocation as such has been made The allotment of Rs 1 18 crores to the State Board is a tentative one The amount that will be actually released to the Board generally depends upon the funds actually received by the Khadi Commission from the Government of India

శ్రీ వి విశ్వేశ్వరరావు One Crore, eighteen lakhs allot చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు అప్పుడే మార్చినెల అయిపోయింది దాంట్లో ఎంతవరకు ఖర్చు అయిందో చెప్పగలరా ?

శ్రీ కె లక్ష్మన్ బాపూజీ దీనికి answer డిసెంబరులో approve చేశాను డిసెంబరులోనే పెద్ద మొత్తములు release చేసినారు తరువాత latest information నా దగ్గరలేదు అంతే కాకుండా ఇంకా end of the year వరకుకూడ కొంత డబ్బు వచ్చేటటువంటి అవకాశాలు ఉంటాయి Next session లో మొత్తం current year భోగట్టా పెట్టడానికి వీలు వుంటుంది

*Carpenters' Societies in the Non-block areas in Vizag District*

723—

*1438 Q —*Sri G Suryanarayana* Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) whether any Carpenters' Socities have been established in the non-block areas in Vizag District, and

(b) if so, their location in various areas in the District.

*Sri K Lakshman Bapuji*

(a) No Carpenters' Societies were established in the Non-block areas in Visakhapatdam District

(b) Does not arise

*Industrial Estate at Nandyal*

724—

*1479 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) whether an Industrial Estate was started at Nandyal,

(b) how many factory buildings have been put up, and

(c) how many of them have been occupied for the industrial purpose and how many are vacant ?

*Sri K Lakshman Bapuji*

(a) Yes, Sir

(b) Four 'F' Type and Six 'G' Type units have been constructed

(c) All the units have been allotted to Small Industrialists but out of them only four units have been occupied so far As some of the units have not been occupied by the allottees one 'G' Type and two 'F' Type units have been temporarily lent to the Technical Education Department for locating the Polytechnic.

(ఎ) అవునండి

(బి) 'F' type వి నాలుగు 'G' type వి ఆరు కట్టబడినవి

(సి) అన్ని factory units allot చేయబడినవి కాని, అందులో నాలుగు factory units మాత్రమే occupy చేసినారు మరికొన్ని industries units ఇంకా occupy చేయనందున ఒక 'G type ని రెండు 'F' type units temporary గా Technical Education Department కు ఇవ్వ బడినవి Poly-technic పెలకొల్పడానికి

శ్రీ పి రాజగోపాలనాయుడు వీటిని occupy చేసేదానికి ఎవరూ దర ఖాస్తులు పెట్టలేదా ?

శ్రీ కె లక్ష్మణబాపూజీ అన్ని పార్టీలకు allot చేయబడినవి నాలుగు units occupy చేసుకొన్నారు తక్కినవారికి ఇంకా machinery supply కాలేదు అందువల్ల అవి occupy చేయకుండా అట్లాగే ఉన్నాయి

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ నంబూరి శ్రీనివాసరావుగారిది ఒక question ఉన్నది మంత్రిగారు దానికి సమగ్రమైన జవాబు తీసుకొని వస్తున్నానని అన్నారు కనుక దానిని 16 తారీఖు postpone చేస్తున్నాను

*Questions and Answers over*

★